డిజిటల్ న్యూస్ పేపర్

మంగళవారం 01, ఏప్రిల్ 2025

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 3,52,725

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1 న ప్రారంభమైన మన మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న మా అభిమాన పాఠకుల అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారధ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)
సారధ్యంలో



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 01, ఏప్రిల్ 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



# వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతం చేసేలా కార్యాచరణ

- ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ చర్చలు

**అమరావతి:** వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నాయి. ఈ మేరకు భారత ప్రభుత్వ ఉక్కు మంత్రిత్వ శాఖ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సోమవారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో చర్చలు జరిపింది.

కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి ప్యాకేజీని మంజూరు చేసిన తర్వాత తదనంతర పరిణామాలపైనా, తీసుకోవాల్సిన చర్యలపైనా ప్రధానంగా చర్చ జరిగింది. సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ... రాష్ట్ర ప్రత్యేక రక్షణదళం(ఎస్పీఎఫ్)తో ప్లాంట్‌కు భద్రత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి నందుకు ఆయన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

మరోవైపు స్టీల్ ప్లాంట్ పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించడం, ప్రస్తుతం పనిచేస్తున్న 2 బ్లాస్ట్ ఫర్నేసులతో పాటు, 3వ ఫర్నేస్‌ను కూడా తిరిగి ప్రారంభించడం వంటి అంశాలను ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి చర్చించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్(RINL)తో తమ రాష్ట్రానికి భావోద్వేగ అనుబంధం ఉందని, దీనిని మిగతా.. 2లో





# ఇదేం పాప'వినాశనం' స్వామీ?

- పాపవినాశనంలో బోటింగు విన్యాసాలా?
- బీజేపీ స్పందించదేం?
- భాగస్వామిగా మారాక మారిన బీజేపీ తీరు
- టీటీడీ సభ్యులు బజ్జున్నారా?
- అధికారులను అడిగేందుకు భయమా?
- 'కోటా టికెట్ల'కు కత్తెర పడుతుందని వెనుకడుగు?
- పవన్ మౌనంపై పెరుగుతున్న విమర్శ
- పొంతనలేని అధికారుల వివరణలు
- భక్తుల మనోభావాలు టీటీడీకి పట్టవా?
- స్వాములు, హిందూ సంఘాల మౌనరాగం
- టీటీడీ టూరిజం స్పాటా?
- వెంకన్న భక్తుల ఆగ్రహం
- వైసీపీ చేతికి టీటీడీ బ్రహ్మాస్త్రం

(మార్తి సుబ్రహ్మణ్యం)

మహానాడు ఫోకస్

అది కొండపై కొలువుదీరిన దేవదేవుడి సన్నిధిలోని పాపవినాశన తీర్థం. అక్కడ నిత్యం వేలాదిమంది భక్తులు స్నానాలు చేస్తుంటారు. మరి అలాంటి పాపవినాశనం తీర్థాన్ని ఎంత పవిత్రంగా తీర్చిదిద్దాలి? ఇంకెంత పరమ పవిత్రంగా ఉంచాలి? టీటీడీ పాలకవర్గం, అధికార గణం మరి ఆ పనిచేస్తోందా?.. ఆ మేరకు భక్తుల మనోభావాలు గౌరవిస్తోందా?.. అదే నిజమైతే వేలాదిమంది వెంకన్న భక్తులు స్నానమాచరించే ఆ తీర్థంలో బోటింగ్ విన్యాసాలేమిటి?

తిరుమల క్షేత్రం ఏమైనా పర్యాటక క్షేత్రమా? ఎవరి అనుమతితో అక్కడ బోటింగ్ చేశారు? అంత సాహసానికి ఒడిగొట్టిన అటవీశాఖ అధికారిపై ఇప్పటిదాకా చర్యలేవీ? సనాతనధర్మ పరిరక్షకుడి అవతార మెత్తిన పవన్ కల్యాణ్ ఎక్కడ? ఇలాంటి అపవిత్ర చర్యలపై టీటీడీ పాలక వర్గం పెదవి విప్పదేం? టికెట్ల కోటాలో కత్తెర పడుతుందని భయమా? అసలు ఈ మొత్తం అపవిత్ర వ్యవహారంలో బీజేపీ భూతద్దం పెట్టి వెతికినా కనిపించదేం? కూటమిలో భాగస్వామిగా మారాక బీజేపీ తీరు మారిందా? అసలు ఆ పార్టీ బోర్డు సభ్యుడు ఉన్నారా? ఈ వ్యవహారంలో దోషి ఎవరు? బోటింగ్‌కు అనుమతి ఇచ్చింది ఎవరు? ఇదీ ఇప్పుడు టీటీడీపై వెంకన్న భక్తులు సంధిస్తున్న ప్రశ్నాస్త్రాలు.

తిరుమల వెంకన్న సన్నిధిలో భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించే పాపవినాశనం తీర్థంలో.. అటవీశాఖ సిబ్బంది బోటింగ్ చేస్తున్న ఫొటోలు, వెంకన్న భక్తుల మనోభావాలను అపవిత్రం చేశాయి. అంతగా వారి మనోభావాలు దెబ్బతీసిన ఆ వైనం విపక్ష వైసీపీకి బ్రహ్మాస్త్రంగా మారి.. విమర్శల వర్షం కురిపించినా, ఇప్పటికీ టీటీడీ మహానుభావులలో ఉలుకు లేదు. పలుకు లేదు. చర్యల కొరడా ఝుళిపించిందీ లేదు.

అసలు ఈ మొత్తం అపవిత్ర చర్యలో దోషులెవరో తేల్చిందీ లేదు. బోటింగు అనుమతి ఇచ్చిన అధికారెవరో తేల్చిందీ లేదు. పత్రికల్లో వార్తలు వస్తాయి.. దానిపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తారు.. కొద్దిరోజుల తర్వాత దానిని మర్చిపోతారు.. మళ్లీ మరొక సంఘటన! ఇదీ టీటీడీ వరస!! ఎవరేమనుంటే మాకేంటన్న ధిక్కారం. అంతేగా.. అంతేగా!!!

తిరుమలలోని కుమారధార, పసుపుధార నీరు పాపవినాశనం డ్యామ్‌కు చేరుతుంటుంది. ఆ ప్రాంతంలూనే టీటీడీకి చెందిన పాపవినాశనం తీర్ంధ, గంగాదేవి ఆలయం ఉంది. మిగతా.. 2లో



- భరోసా కాదు.. సమస్యల పరిష్కారం కోసం వచ్చా!
- కూటమి ధర్మం పాటించే బాధ్యత మేం తీసుకుంటాం!
- సమస్యలు ఉంటే కలిసికట్టుగా పరిష్కరించుకుందాం
- పార్టీలో సంస్కరణల కోసం పోరాటం చేస్తున్నా...
- కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు ఇస్తాం
- ఖర్చుల కోసం రాజకీయాలపై ఆధారపడాల్సిన పనిలేదు
- యలమంచిలి నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి నారా లోకేష్

# టీడీపీలోకి నిత్యం యువత అడుగు పెట్టాలి

**యలమంచిలి, మహానాడు:** కార్యకర్తలకు భరోసా కాదు.. సమస్యలు పరిష్కరించేందుకు వచ్చానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా, అచ్యుతాపురంలో యలమంచిలి నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో మంత్రి లోకేష్ సమన్వయ సమావేశం నిర్వహించారు. అనంతరం కార్యకర్తలతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. వైసీపీ విధ్వంస పాలనపై అందరం కలిసికట్టుగా పోరాడి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 94శాతం స్ట్రైక్‌రేట్‌తో 164 సీట్లు సాధించాం. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 1995 నాటి ముఖ్యమంత్రిని చూస్తారని అంటున్నారు. ఈ రోజు పార్టీలో చాలా మార్పు వచ్చింది. యువకులకు అవకాశం కల్పించారు. కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ అధినేతలు అనే మాటను శిరసావహిస్తూ.. నియోజకవర్గ పర్యటనలో ముందుగా కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నారు. వారి సమస్యలను తెలుసుకుంటున్నాం. నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి. చంద్రబాబునాయుడు కూడా కార్యకర్తలను కలుస్తున్నారు.

## రికార్డులు సృష్టించాలన్నా, తిరిగి రాయాలన్నా టీడీపీతోనే సాధ్యం

దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా కోటి మంది సభ్యత్వాలతో టీడీపీ చరిత్ర సృష్టించింది. నేను ఎక్కడికి వెళ్లినా సభ్యత్వం గురించే అడుగుతున్నారు. రికార్డులు సృష్టించాలన్నా, తిరిగి రాయాలన్నా టీడీపీతోనే సాధ్యం. 2014 మహానాడులో కార్యకర్తల సంక్షేమ విభాగాన్ని ప్రారంభించాం. ఆపదలో ఉన్న కార్యకర్తలకు అండగా నిలుస్తున్నాం. ఆనాటి కాంగ్రెస్ పాలనలో అనంతపురంలో తన పిల్లల ముందే తండ్రిని హత్య చేశారు. టీడీపీ కార్యకర్త పిల్లలను దత్తత తీసుకుని చదివించాం. నేడు వారు ఐబీఎం వంటి ప్రఖ్యాత సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కార్యకర్తల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ సుమారు రూ.140 కోట్లు ఖర్చుచేయడం జరిగింది. ఇప్పుడు ప్రమాదబీమాను రూ.5 లక్షలకు పెంచాం. కార్యకర్తలకు ఇంకా చేయాల్సింది చాలా ఉంది. కార్యకర్తలు సొంత కాళ్లపై నిలబడేలా ప్రత్యేక కార్యక్రమం రూపొందిస్తాం. హెరిటేజ్ ఆ విధంగానే వృద్ధిపథంలోకి వచ్చింది. మా ఖర్చుల కోసం రాజకీయాలపై ఆధారపడాల్సిన పనిలేదు.

## సమస్యలు ఉంటే కలిసికట్టుగా పరిష్కరించుకుందాం

మహానాడు నాటికి అన్ని కమిటీలను పూర్తిచేయాలి. మన పార్టీలో పెద్ద జబ్బు ఉంది. అదేఅలక. మనం అందరం కుటుంబ సభ్యులం. సమస్యలు ఉంటే కలిసికట్టుగా చర్చించుకుని పరిష్కరించుకుందాం. మిగతా.. 2లో

# చేసిన అభివృద్ధి చెప్పకపోతే ప్రత్యర్థుల అబద్ధాలు జనంలోకి వెళ్తాయ్!

- పార్టీ కేడర్ అప్రమత్తంగా వ్యవహరించాలి
- జగన్‌పై కంటే పార్టీ కార్యకర్తల కోసమే ఎక్కువగా పోరాడుతుంటా...
- జూన్ నుంచి మనం సాధించిన విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి!
- కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం
- భిన్నాభిప్రాయాలు ఉన్నా అందరూ కలిసికట్టుగా ముందుకుసాగాలి
- తెలుగుదేశం పార్టీలో కార్యకర్తకే అగ్రతాంబూలం, ఆ తర్వాతే ఎవరైనా!
- మూడుసార్లు ఉత్తమ కార్యకర్త అవార్డు అందుకున్న ఆదిరెడ్డికి ప్రత్యేక అభినందన
- ఉత్తమ కార్యకర్తల సమావేశంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

**యలమంచిలి, మహానాడు:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై జూన్ నుంచి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలి, పెన్షన్లు, అన్నక్యాంటీన్, స్టీల్ సిటీ, ఎన్ టిపిసి, మిగతా.. 2లో






## వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర నిర్మాణంలో భాగస్వాములు కావాలి

- విద్యార్థులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు
- ఆంగ్లభాషతోనే అభివృద్ధి అన్న అపోహను విడనాడాలని హితవు
- మాతృ భాషలో అధ్యయనం చేయాలని సూచించిన మంత్రి
- మాతృ భాషాభ్యాసంతోనే చైనా, జపాన్ వంటి దేశాలు ఎదిగాయి
- చాట్రగడ్డలో సరస్వతీ విద్యా మందిర్ నూతన భవన నిర్మాణానికి మంత్రి సత్యకుమార్ శంకుస్థాపన

2లో..

# సీఎం గారు... మీకు మానవత్వం లేదా?

- జుట్టుపట్టుకుని గొడ్డులాగా బాదుతారా?
- అప్పులు తెచ్చి, భూములమ్మితే తప్ప పాలించే పరిస్థితి లేదా?
- ఆ మాత్రానికి మీరెందుకు?
- కేఏ పాల్‌కు అప్పగించినా అదే పనిచేస్తారు కదా?
- ఇంత జరుగుతుంటే విద్యా కమిషన్ ఏం చేస్తోంది?
- వాళ్ల నోళ్లెందుకు మూతపడ్డాయి?
- హెచ్‌సీయూ ఘటనపై తక్షణమే విచారణ జరపాలి
- బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలి
- సన్నబియ్యం కార్యక్రమంలో ప్రధాని ఫోటో ఏది?
- రేషన్ బియ్యం ఖర్చులో రూ.10 వేల కోట్లకుపైగా ఖర్చు చేసేది కేంద్రమే
- రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.2 వేల కోట్లు మాత్రమే
- కిలోకు రూ.40లు చెల్లిస్తోంది మేమే
- మీరు భరించేది కిలోకు రూ.10 మాత్రమే
- ఈ విషయంలో మోదీ ప్రభుత్వం గొప్పదా? రాష్ట్ర ప్రభుత్వం గొప్పదా?
- అయినా కేంద్ర సహకారంపై ఎందుకు నోరు విప్పరు?
- జీహెచ్‌ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ ఒక్కటైనయ్
- మజ్లిస్‌ను గెలిపించేందుకే కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీ చేయడం లేదు
- ఈ మూడు పార్టీల కుట్రలను తెలంగాణ సమాజం గమనించాలి
- బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్:** సెంట్రల్ వర్శిటీ భూములను రక్షించేందుకు ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల విచక్షణారహితంగా లాఠీఛార్జ్ చేయడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిప్పులు చెరిగారు.

"ముఖ్యమంత్రికి కనీస మానవత్వం లేదా? హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూముల రక్షణ కోసం విద్యార్థులు ఆందోళన చేస్తుంటే... వాళ్లను గొడ్డును బాదినట్లు బాదుతారా? అమ్మాయిలని చూడకుండా జుట్టుపట్టుకుని గుంజుకుపోయి చితకబాదుతారా? ఇదేం పద్ధతి? భూములు అమ్మకుంటే రాష్ట్రాన్ని పాలించే పరిస్థితి లేదా? భూములన్ని వేల కోట్లు సంపాదించి దండుకోవడమే మీ పనా? రాబోయే తరాలకు గజం భూమి కూడా ఉంచకుండా చేస్తారా? ఇదేం పాలన? అంత మాత్రాన మీరెందుకు...కేఏ పాల్ కు అప్పగించినా అదే పని చేస్తారు కదా?"అంటూ మండిపడ్డారు.

బీజేపీ రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షుల సమావేశంలో పాల్గొనేందుకు మిగతా.. 2లో



# హైదరాబాద్‌లో వాన్ గార్డ్ జీసీసీ

- ఏఐ, డేటా అనాలసిస్, మొబైల్ టెక్నాలజీ సెంటర్
- ఈ ఏడాది చివరి నాటికి ప్రారంభం
- నాలుగేండ్లలో 2300 ఉద్యోగ అవకాశాలు
- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి
- దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే

**హైదరాబాద్:** ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (GCC) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం.

వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, మిగతా.. 2లో



# దుస్తులు చించి.. దుశ్శాసన పర్వమా? సిగ్గుచేటు!

- వన్యప్రాణుల రోదనలు మీకు వినిపించడం లేదా రాహుల్?
- యూనివర్సిటీలో ఫుట్‌బాల్ ఆడి మరీ అక్కడున్న భూములపైన కన్ను వేశాడు
- విక్రమార్క, శ్రీధర్ బాబు లాంటి వాళ్ళు ఈ అంశంలో ఎందుకు మాట్లాడట్లేదు?
- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులతో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



8లో..

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 01, ఏప్రిల్ 2025 ||

## హైదరాబాద్‌లో వాన్ గార్డ్ జీసీసీ

**మొదటి పేజీ తరువాయి..** జీసీసీ-వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో తమ జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపింది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తుంది ప్రపంచవ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు ఆర్థిక సేవలు అందిస్తుంది. హైదరాబాద్‌లో వాన్ గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ప్లాన్ చేస్తోంది. హైదరాబాద్‌లో వాన్ గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు.

మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణముందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్‌ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నామన్నారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ టెక్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లకు అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతం చేసేలా కార్యాచరణ

**మొదటి పేజీ తరువాయి..**

పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. స్టీల్ ప్లాంట్ బలోపేతం చేసేందుకు తమ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని, ఆర్థిక సాయం ప్రకటించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్రానికి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.

వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ సమన్వయంతో కలిసి పనిచేయాలని, ఉక్కు కర్మాగారానికి తిరిగి పూర్వ వైభవం తీసుకురావాలని చెప్పారు. ఇందుకు అవసరమైన సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తూనే ఉంటుందని హామీ ఇచ్చారు.

వైజాగ్ స్టీల్ ప్లాంట్ నిర్వహణ వ్యయం తగ్గించుకోవడంతో సమర్థత, సామర్థ్యం పెంచుకోకపోతే ఆశించిన ఫలితాలు రావని అధికారులతో ముఖ్యమంత్రి అన్నారు.

ఈ సమావేశంలో ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్, జాయింట్ సెక్రటరీ అభిజిత్ నరేంద్ర, ఎన్ఎండీసీ సీఎండీ అమితవ ముఖర్జీ, ఆర్ఐఎన్ఎల్ ఇన్చార్జ్ సీఎండీ అజిత్ కుమార్ సక్సేనా, మెకాన్ సీఎండీ ఎస్కే వర్మ, ఎంఎస్‌టీసీ లిమిటెడ్ సీఎండీ మనోభేంద్ర ఘోషల్ పాల్గొన్నారు.

## చేసిన అభివృద్ధి చెప్పకపోతే ప్రత్యర్థుల అబద్ధాలు జనంలోకి వెళ్తాయ్!

**మొదటి పేజీ తరువాయి..**

బల్క్ డ్రగ్ పార్కు వంటి విజయగాథలను ప్రజల్లోకి తీసుకెళ్లండి. చేసిన పనులు చెప్పుకోకపోతే ప్రత్యర్థులు చెప్పే అబద్ధాలు జనంలోకి వెళ్తాయి. ఈ విషయంలో పార్టీ కేడర్ అప్రమత్తంగా వ్యవహరించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురంలో ఉత్తమ కార్యకర్తల సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.... ఇటీవల నేను



ఢిల్లీలో ఒక ఫంక్షన్ కు వెళ్లాను. అక్కడ మన సభ్యత్వం గురించే చర్చ జరుగుతోంది. అయిదు లక్షలు చేయలేకపోతున్నాం, కోటి సభ్యత్వాలు ఎలా చేశారని అడిగారు. ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు హయాం నుంచి సభ్యత్వం మనకు ఒక ఎమోషన్. యలమంచిలి నియోజకవర్గంలో 41వేల సభ్యత్వం చేసినందుకు అభినందనలు.

యువగళం పాదయాత్రలో కష్టపడిన కార్యకర్తలను గుర్తించాలని ఇక్కడకార్యకర్తలు నాకు చెప్పారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ, సోషల్ మీడియా, సభ్యత్వ నమోదులో మెరుగైన పనితీరు కనబర్చిన వారివివరాలను ఆన్‌లైన్‌లో పెట్టా. ఎవరు పనిచేస్తున్నారో తెలుసుకునే ందుకు ఈ విధానం అమలుచేస్తున్నాం. టీడీపీలో కష్టపడిన కార్యకర్తలకే నామినేటెడ్ పదవులు ఇస్తాం. ఈ విషయంలో క్లారిటీతో ఉన్నాం, కష్టపడి పార్టీకోసం పనిచేయండి. ప్రస్తుత మన ప్రభుత్వం అయిదేళ్లు ఉంటుంది. తొలిసారి అవకాశం రాకపోయినా మూడు విడతల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం, అధైర్యపడవద్దు.

### అలకలు మాని పార్టీకోసం పనిచేయండి

మే తర్వాత కేడర్ అంతా ప్రజల్లోకి వెళ్లాలి... మేనెలలో కడపలో మహానాడు నిర్వహించబోతున్నాం. ఈలోగా కుటుంబ సాధికార సమితులు, బూత్, క్లస్టర్ కమిటీలు, అనుబంధ సంఘాలు, జిల్లా కమిటీల నియమకాన్ని పూర్తిచేస్తాం. మహానాడులో జాతీయ అధ్యక్షుడి ఎన్నిక తర్వాత రాష్ట్ర కమిటీ నియమాకం చేపడతాం. పార్టీ కేడర్ అంతా ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రజల్లోకి వెళ్లాలి. జగన్ పై కంటే పార్టీ కార్యకర్తల కోసమే నేను ఎక్కువగా పోరాడుతుంటాను. సమస్యలపై నిర్ణయం తీసుకునే వరకు అందరం కూర్చుని చర్చిద్దాం. ఒకసారి నిర్ణయం తీసుకున్నాక అందరం కలిసి పనిచేయాల్సిందే. అలకలుమాని నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలి.

### ఇకపై నిరంతరం యువరక్తం ఎక్కిస్తాం

ఇకపై పార్టీలో నిరంతరం యువరక్తం నింపాలని నిర్ణయించాం. యువత రాజకీయాల్లోకి రావాలి. ఏ నాయకుడు కూడా ఒకే పదవిలో మూడుసార్లకు మించి ఉండకూడదని ప్రతిపాదిస్తున్నాం. గ్రామస్థాయి అధ్యక్షుడికి కూడా పొలిట్ బ్యూరోలో స్థానం లభించే పరిస్థితి రావాలి. పార్టీలో కరుడుగట్టిన కార్యకర్తలంతా అయిదేళ్లు నరకం అనుభవించారు. ఎన్నో కేసులుపెట్టి హింసించారు. హెూంమంత్రి అనితపై కూడా 23 కేసులు ఉన్నాయి. పాదయాత్ర సమయంలో పోలీసులు నాకు సెక్యూరిటీ అడిగితే ఇవ్వలేదు. ఇప్పుడు వద్దంటే వస్తున్నారు. రామతీర్థం వెళ్లడానికి బాబు విశాఖ ఎయిర్ పోర్టుకు వస్తే రోడ్డుకు అడ్డుగా పొక్లయినర్లు పెట్టారు. పాదయాత్ర సమయంలో నా స్టూల్, మైక్ లాక్కున్నారు. ఈరోజు టైం బాగుంది కదా అని గతాన్ని మర్చిపోవద్దు. కుటుంబంలో మాదిరి పార్టీలో కూడా భిన్నాభిప్రాయాలు ఉంటాయి. పరిష్కరించుకొని ముందుకు సాగాలి.

### ఓర్పు, సహనంతో ప్రజల్లోకి వెళ్లండి

తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే ఫస్ట్, కేడర్ కార్యాలయాలకు వెళ్లి చట్టపరంగా పరిష్కరించరించగలిగిన సమస్యలను స్థానికంగా పరిష్కరించేందుకు చొరవచూపాలి. మేనెల నుంచి ప్రతిరోజూ 300 మందికి చొప్పున పార్టీ కేడర్‌కు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తాం. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించుకోవాలి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10నెలలు అయింది. మరో రెండునెలల్లో మహానాడు నిర్వహించుకోబో తున్నాం. ఇతర పార్టీ ఎమ్మెల్యే ఉన్నచోట సమన్వయ లోపం కారణంగా సమస్యలు వస్తున్నాయి.ఎమ్మెల్యే లేనిచోట అక్కడ ఇన్‌ఛార్జి ప్రతివారం కూర్చుని మాట్లాడు కోవాలి. చట్టపరిధిలోని పనుల కోసం కార్యకర్తలు కార్యాలయాలకు వెళితే పనులు చేయాల్సిందే. ఓర్పు, సహనంతో ప్రజల్లోకి వెళ్లాలని మంత్రి లోకేష్ కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ కార్యకర్తలను మంత్రి లోకేష్ అభినందించారు. సభ్యత్వం, మన టీడీపీ, భవిష్యత్తుకు గ్యారంటీ వంటి అంశాల్లో అవార్డు అందుకున్న ధర్మాల ఆదిరెడ్డి అనే కార్యకర్తను ప్రత్యేకంగా అభినందించారు.

### తప్పుడు కేసుల ఎత్తివేతకు చర్యలు తీసుకుంటాం

ఈ సమావేశంలో పలు సమస్యలను కార్యకర్తలు మంత్రి లోకేష్ దృష్టికి తెచ్చారు. వైసీపీ సర్పంచ్ లతోపాటు 10శాతం వైసీపీ వారు కూడా టీడీపీ సభ్యత్వ కార్డులు తీసుకున్నారని తెలిపారు. అచ్యుతాపురం సెజ్ కు సంబంధించి ఆర్ అండ్ ఆర్ లో ఇంకా 200 మందికి స్థలాలు ఇవ్వలేదు, ఆ సమస్యను పరిష్కరించండి. పూడిమడకలో ఫిషింగ్ హార్బర్ నిర్మించండి. ఉపాధి హామీ, నీరు-చెట్టు బిల్లులు చెల్లించండి. కార్యకర్తలపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని కోరారు. ఉపాధి హామీ, నీరు-చెట్టు బిల్లులు, తప్పుడు కేసులకు సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని సంప్రదించాలని మంత్రి లోకేష్ కోరారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ఉత్తరాంధ్ర కో ఆర్డినేటర్ దామచర్ల సత్య, యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జి ప్రగడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం గారు... మీకు మానవత్వం లేదా?

**మొదటి పేజీ తరువాయి..**

కొద్దిసేపటి క్రితం పార్టీ రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసిన బండి సంజయ్ ఈ సందర్భంగా మీడియా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ఆయనేమన్నారంటే...

అందరికీ ఉగాది, శ్రీరామనవమి శుభాకాంక్షలు. నిన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో విద్యార్థులపై పోలీసులు చేసిన లాఠీఛార్జీ చూసి బాధపడని వాళ్లు లేరు. ప్రతి ఒక్కరికి కళ్లల్లో నీళ్లు తిరిగాయి. కాంగ్రెస్ వాళ్లు మాత్రం ఏదో గొప్ప పనిచేశామని అనుకుంటున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రికి కనీస మానవత్వం లేనట్లుంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూముల రక్షణ కోసం విద్యార్థులు ఆందోళన చేస్తుంటే... వాళ్లను గొడ్డును బాదినట్లు బాదుతారా?

అమ్మాయిలని చూడకుండా జుట్టుపట్టుకుని గుంజుకుపోయి చితకబాదుతారా? ఇదేం పద్ధతి? భూములు అమ్ముకుంటే రాష్ట్రాన్ని పాలించే పరిస్థితి లేదా? ఈనెల జీతాలివ్వాలంటే భూములు అమ్మాల్సిందేనా? భూములన్ని వేల కోట్లు సంపాదించి దండుకోవడమే మీ పనా? రాబోయే తరాలకు గజం భూమి కూడా ఉంచకుండా చేస్తారా? ఇదేం పాలన?

ఏబీవీపీ విద్యార్థులు ఆందోళన చేస్తుంటే రూముల్లో దూరి కొడతారా? రాత్రివేళ ఇష్టమొచ్చినట్లు కొట్టి అరాచక పాలన చేస్తారా? లాఠీఛార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. మొత్తం ఘటనపై విచారణ జరపాలి. ఇంత జరుగుతుంటే విద్యా కమిషన్ ఏం చేస్తోంది? వాళ్లంతా విద్య గురించి మాట్లాడేవాళ్లు కదా? కమ్యూనిస్టు భావజాలంతో కొట్లాడతామని చెప్పుకుంటారు కదా? మరి వాళ్ల నోళ్లెందుకు మూతపడ్డాయి? వేల కోట్లకు భూములమ్మితే మీకు కూడా కమీషన్లు వస్తున్నాయని మౌనంగా ఉన్నారా? స్పష్టం చేయాలి.

అసలు వర్శిటీ భూములు అమ్మాల్సిన కర్మ ఏంది? అమ్మడానికి మీరెవరు? అభివృద్ధి పేరుతో భూములను అమ్మి పాలించడానికి మీరెందుకు? కేఏ పాల్ కు అప్పగించినా అదే పని చేస్తారు కదా? మరి అప్పులు తెచ్చి, భూములు అమ్మి, ప్రజల ఆస్తులను అమ్ముతామని ఎన్నికలకు ముందే ఎందుకు చెప్పలేదు? చెబితే ఒక్క ఓటు కూడా పడకపోయేది కదా? అందుకే హెచ్ సీయూ భూముల అమ్మకాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి. ఈ విషయంలో విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోంది.

రేషన్ బియ్యంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన క్లారిటీ ఇవ్వాలి. సన్నబియ్యం విషయంలో మొత్తం ఖర్చు ఎంత? అందులో కేంద్ర, రాష్ట్ర వాటా ఎంతో స్పష్టం చేయాలి. ఈ బియ్యం విషయంలో ఏటా నరేంద్రమోదీ ప్రభుత్వం రూ.10 వేల కోట్లకుపైగా ఖర్చు చేస్తోంది. కిలోకు రూ.40 చొప్పున ఖర్చు చేస్తోంది కేంద్ర ప్రభుత్వమే. వడ్ల కొనుగోలు మొదలు, రవాణా, మిల్లింగ్, సుతిలీ తాడు ఛార్జీలన్నీ భరించేది కేంద్రమే. ఆఖరికి రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోలు కోసం అప్పు తీసుకొస్తే...వడ్డీతోసహా పైసలన్నీ చెల్లించేది కేంద్రమే.

సన్న బియ్యం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కిలోకు రూ.10లు మాత్రమే భరిస్తోంది. మహా అంటే రూ.2 వేల కోట్లకుపైగా భారం పడుతోంది. ఈ లెక్కన రూ.10 వేల కోట్లకు పైగా చెల్లిస్తున్న మోదీ ప్రభుత్వం గొప్పదా? 2 వేల కోట్లకుపైగా భరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గొప్పదా? ప్రజలకు వాస్తవాలు చెప్పాలి. కేంద్రం ఇంత చేస్తున్నా నిన్న జరిగిన కార్యక్రమంలో ఈ విషయాన్ని ఒక్క సారైనా చెప్పారా? ప్రధానమంత్రికి కనీసం థ్యాంక్స్ చెప్పరా? అసలు ప్రధాని ఫోటో పెట్టకపోవడం ఎంత వరకు కరెక్ట్? సీఎం ఫోటో పెట్టడంలో తప్పు లేదు... కానీ ప్రధాని ఫోటో ఎందుకు పెట్టడం లేదన్నదే మా ప్రశ్న.

జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలన్నీ ఒక్కటి కాబోతున్నయ్. మజ్లిస్ అభ్యర్థిని గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పనిచేస్తున్నయ్. ఇప్పటికే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాల సమావేశానికి ఈ రెండు పార్టీలు కలిసే హాజరైనయ్. త్వరలో హైదరాబాద్ లో జరిగే బహిరంగ సభ ఏర్పాట్లు రెండు పార్టీలు కలిసే పనిచేస్తున్నయ్. ఎవరిని పిలవాలో కలిసే డిసైడ్ చేస్తున్నాయి.

అట్లాగే జీహెచ్ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసే ఎంఐఎం అభ్యర్థికి మద్దతిస్తున్నాయి. నిజానికి బీఆర్ఎస్ కు ఈ ఎన్నికల్లో అత్యధికంగా 70కిపైగా ఓట్లున్నాయి. అయినా పోటీ చేయడం లేదు. కాంగ్రెస్ కూడా అంతే. మజ్లిస్ ను గెలిపించేందుకు సిద్ధమైనయ్. ఈ మూడు పార్టీలు ఒక్కటే అనడానికి ఇంతకంటే మంచి ఉదాహరణ లేదు. తెలంగాణ సమాజ ఆలోచించాలి.

ఈ రెండు పార్టీలు కలిసి హైదరాబాద్ ను, తెలంగాణను మజ్లిస్ చేతుల్లో పెట్టడానికి ప్రయత్నిస్తున్నాయి. లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేయాలని భావిస్తోంది. ఈ విషయంపై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి నాయకత్వంలో అందరి అభిప్రాయాలు తీసుకుని నిర్ణయం తీసుకుంటాం.

గ్రూప్ 1 పరీక్షలంతా గందరగోళంగా ఉంది. గతంలో బీఆర్ఎస్ మాయంలో గ్రూప్ 1 పరీక్ష లీక్ అయ్యింది. కాంగ్రెస్ పాలనలో గ్రూప్ 1పై అభ్యర్థులు అనేక అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారు. వీటిని రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి. మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరగకుండా న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం.

## టీడీపీలోకి నిత్యం యువత అడుగు పెట్టాలి

**మొదటి పేజీ తరువాయి..**

ప్రతి బుధవారం నియోజకవర్గ ఇన్‌ఛార్జీలతో కార్యకర్తలతో సమావేశం నిర్వహించాలి. గురువారం ఆ ఇన్‌ఛార్జీ ఎమ్మెల్యేతో చర్చించాలి. కూటమి ధర్మం ప్రకారం యలమంచిలి సీటును జనసేనకు






కేటాయించారు. కూటమికి 58శాతం ఓట్లు వచ్చాయి. చిన్న, చిన్న సమస్యలు ఏవైనా ఉంటే చర్చించుకుని పరిష్కరించుకోవాలి. వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు చేసిందేమీ లేదు. అందుకే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సమస్యల పరిష్కారం కోసం ప్రజలు పెద్దఎత్తున విన్నవిస్తున్నారు. సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. తెలుగువారు ఎక్కడున్నా నెం.1 స్థానంలో ఉండాలన్నదే మా లక్ష్యం. ఇందుకోసం కలిసికట్టుగా పనిచేయాలి.

### కూటమి ధర్మం పాటించే బాధ్యత మేం తీసుకుంటాం

నియోజకవర్గ పర్యటనల్లో పోలీసులు వద్దన్నా వస్తున్నారు. ఇదే పోలీసులు చంద్రబాబునాయుడుని గేటు దాటనివ్వలేదు. రామతీర్థం వస్తుంటే పోలీసులే టిప్పర్లు అడ్డుపెట్టిన పరిస్థితి. చేయని తప్పునకు చంద్రబాబుని 53 రోజుల పాటు జైల్లో అక్రమంగా నిర్బంధించారు. యువగళం పాదయాత్రను అడుగడుగునా అడ్డుకున్నారు. నాపై 23 కేసులు నమోదు చేశారు. ఇప్పుడు అధికారంలో ఉన్నామని కష్టకాలం మర్చిపోకూడదు. కలిసికట్టుగా పనిచేయాలి. కూటమి ధర్మం అందరూ పాటించాలి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నాయకత్వంలో కూటమి ధర్మం పాటించే బాధ్యత తీసుకుంటాం. సమస్యలు ఉంటే కలిసికట్టుగా చర్చించుకుని పరిష్కరించుకోవాలి. మిత్రధర్మం పాటించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంది.

### పార్టీలో సంస్కరణల కోసం పోరాడుతున్నా

పార్టీలో సంస్కరణల కోసం పోరాడుతున్నా. పార్టీలో నిరంతరం యువరక్తం పారాలి. ఒక వ్యక్తి పదవిలో మూడు సార్లు కంటే ఎక్కువగా ఉండకూడదు. ఒక మండల పార్టీ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు ఎందుకు కాకూడదని, పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు ఇస్తామన్నాని మంత్రి లోకేష్ అన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భరోసా ఇచ్చేందుకు రాలేదని.. సమస్యలు పరిష్కరించేందుకు వచ్చానని చెప్పారు. అనంతరం ప్రతిఒక్కరితో ఫోటోలు దిగారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా మంత్రి వంగలపూడి అనితతో పాటు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, యలమంచిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు, టీడీపీ అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, ఉత్తరాంధ్ర కో ఆర్డినేటర్ దామచర్ల సత్య, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం

అంతకుముందు విశాఖ నుంచి అచ్యుతాపురం బయలుదేరిన మంత్రి నారా లోకేష్‌కు పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. గాజువాక సెంటర్, అనకాపల్లి బైపాస్ వద్ద పార్టీ జెండాలు చేతబూని పెద్దఎత్తున నినాదాలు చేశారు. కాన్వాయ్ ఆపి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారితో కలిసి ఫోటోలు దిగారు.

## వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర నిర్మాణంలో భాగస్వాములు కావాలి

**రేపల్లె, బాపట్ల జిల్లా:** ప్రధాని నరేంద్రమోడీ కలలు కంటున్న వికసిత్ భారత్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలలు కంటున్న స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా రేపల్లె రూరల్ మండలం చాట్రగడ్డ గ్రామంలో సనాతన వేదాంత నిష్టాశ్రమ శ్రీ సరస్వతీ విద్యామందిర్ నూతన భవనం శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. మాతృభాషలో అధ్యయనం కొనసాగించాలన్నారు. ఆంగ్లభాషతో మాత్రమే అభివృద్ధి చెందగలమన్న అపోహను విడనాడాలని హితవు పలికారు. ఆంగ్లభాష వుంటేనే వున్నత స్థాయికి వెళ్తామన్న అపోహలను పిల్లల మనసుల్లో చొప్పించే ప్రయత్నాలను తల్లిదండ్రులు విరమించాలనీ, మాత్రుభాషలో విద్య అభ్యసించిన వారికి సృజనాత్మకత ఉంటుందనీ మంత్రి తెలిపారు.

ఆంగ్లభాష కేవలం ఒక సమాచార మాధ్యమం మాత్రమేనని, ఆంగ్లభాషలో చదివినంత మాత్రాన ఎవరూ ఎక్కువ స్థాయికి ఎదగలేరని ఆయన స్పష్టం చేశారు. మన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం , ప్రధాని నరేంద్రమోడీ వంటి వారు ఇందుకు ఉదాహరణగా నిలుస్తారన్నారు. జపాన్, చైనా వంటి దేశాలు తమ తమ మాత్రుభాషలోనే విద్య అభ్యసించి ఎదిగాయన్నారు. విద్యాదానం అన్నిదానాల కన్నా గొప్పదన్న సిద్ధాంతాన్ని నమ్మి ఆచరించి సరస్వతీ విద్యా మందిర్ సంస్థకు శతాబ్ది కాలం క్రితమే ఇంత పెద్ద స్థలాన్ని విరాళంగా ఇచ్చి దాతృత్వాన్ని చాటుకున్న వీరమాచినేని వీరాంజనేయ శాస్త్రి , మైనేని రాజగోపాలరావు, వెలగపూడి రామక్రుష్ణ , శీతారామయ్య సామాజిక సేవా దృక్పధానికి ప్రణమిల్లుతున్నాననీ అన్నారు. గతంలో విద్యా ప్రాశస్త్యాన్ని తెలుసుకుని స్థలం రూపంలో కానీ, ఆర్థిక రూపేణా కానీ సహాయం అందించి వెన్నుదన్నుగా నిలబడిన మహానుభావులెందరో ఉన్నారన్నారు. ఈ సంస్కృతి కాలక్రమేణా తగ్గుముఖం పట్టిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంస్కృతి మళ్ళీ రావాలని తాను కోరుకుంటున్నానన్నారు. ఇలాంటి తరుణంలో దాతలు విద్యా సంస్థలకు సమకూర్చిన ఆస్తులను కబ్జా చేసే ప్రయత్నాలు గత ఐదేళ్లకాలంలో పెరిగిపోయాయన్నారు. దీన్ని అంతం చేసి విద్యా, వైద్య సౌకర్యాల కోసం దాతలు ముందుకొచ్చే సంస్కృతిని తీసుకు రావాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు.

ఆంగ్లభాషపై మోజుతో అనేక పాఠశాలలు మూతపడుతున్న తరుణంలో మూతపడిన ఈ పాఠశాలను 2023లో పున:ప్రారంభించి ఆదర్శ పాఠశాలగా అభివృద్ధి చేస్తున్న యాజమాన్యానికి, అందుకు సహకరిస్తున్న గజపతిరావు వంటి విశ్రాంత ఉపాధ్యాయునికి తాను అభినందిస్తున్నాన్నారు.

దీనిని విస్తరించే కార్యక్రమంలో తనను భాగస్వాములను చేసిన యాజమాన్యానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నా నన్నారు. సరస్వతి విద్యా మందిర్ మాతృ సంస్థ అయిన విద్యా భారతి సంస్థ దేశంలో 24,128 పాఠశాలల్ని నిర్వహిస్తోందన్నారు. ఇటీవల ఒక అమెరికన్ సంస్థ నిర్వహించిన ఇంపాక్ట్ స్టడీలో సరస్వతీ విద్యా మందిర్ సంస్థలు కొన్ని కోట్ల కుటుంబాలలో వెలుగులు నింపిన విషయం బయటపడిందన్నారు.

రేపల్లె ప్రాంతంలో వైద్య సౌకర్యాల అభివృద్ధి తాను దృష్టి పెడతానని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారు.

ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఎపిఎస్సార్టీసి చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కమిటీ అధ్యక్షులు మరియు కరస్పాండెంట్ పి.రమేష్ చంద్ర, సరస్వతీ విద్యా పీఠం రాష్ట్ర కార్యదర్శి కొసం జగదీష్, పవర్ మేక్ రావూరు శ్రీనివాసరావు, సెక్రటరీ నార్ల సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇదేం పాప‘వినాశనం’ స్వామీ?

**మొదటి పేజీ తరువాయి..**

స్వామిని దర్శించుకున్న ప్రతి ఒక్కరూ ఇక్కడకు వచ్చి, స్నానం చేస్తుంటారు. అయితే ఇది అటవీశాఖ పరిధిలో ఉండటంతో పెద్దగా అభివృద్ధి కాలేదు. ఇదీ క్లుప్తంగా పాపవినాశనం కథ.

ముచ్చటగా మూడురోజుల క్రితం తిరుమల కొండపై ఉన్న ఈ పాపవినాశనం తీర్థంలో బోట్లు తిరగడం సంచలనం సృష్టించింది. మీడియాలో వచ్చిన ఆ వార్త వెంకన్న భక్తులను ఆగ్రహానికి గురిచేసింది. భక్తుల స్నానాలకు తప్ప మరెలాంటి కార్యకలాపాలకూ స్థానం లేని ఆ తీర్థంలో బోట్లు ఎలా వచ్చాయి? ఎవరు అనుమతి ఇచ్చారు? అన్న ప్రశ్నలు వెల్లువెత్తాయి.

దానితో అటవీశాఖ జిల్లా అధికారి పి.వివేక్ మీడియాముందు కొచ్చి.. వెంకటేశ్వర నేషనల్ పార్క్ శేషచలం బయో స్పేర్ రిజర్వు లోని పాపవినాశనం డ్యామ్ చుట్టూ చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం వచ్చిందని చెప్పారు. ఆ తనిఖీల కోసమే బోట్లు వినియోగించామని, మళ్లీ తిరిగి బోట్లను వెనక్కి పంపించామని సెలవిచ్చారు. బాగానే ఉంది. కానీ సదరు సారును కూంబింగ్‌కు అనుమతించింది ఎవరన్నది ఇప్పటిదాకా తేల్చలేదు.

ఇంకోవైపు టూరిజం కోసమే బోటింగ్ చేస్తున్నామన్న అటవీశాఖ సిబ్బంది ప్రకటనలు చూస్తే.. తిరుమల దైవక్షేత్రమా? పర్యాటక ప్రాంతమా? అన్న కొత్త సందేహాలకు కారణమయింది.

కాగా కొద్దిరోజుల క్రితం కొండపైన చోటుచేసుకున్న పరిణామాలు వైసీపీకి బ్రహ్మాస్త్రంగా పరిణమించడం, టీడీపీ వర్గాలను ఆందోళన పరుస్తోంది. ప్రధానంగా కొండమీద ఉన్న బాలాజీనగర్‌లో మద్యం పట్టుకున్నట్లు, స్వయంగా పోలీసులే ప్రకటించారు. గెస్టుహౌసుల వద్ద తాగుబోతులు భయభ్రాంతులను చేస్తున్న వైనం కూడా వెలుగుచూసిన వైనాన్ని.. టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మీడియా సమక్షంలోనే చాకిరేవు పెట్టారు.

కొండపైన మద్యం దొరుకుతుంటే టీటీడీ అధికారులు ఏం చేస్తున్నారన్న భూమన ప్రశ్నలకు ఇప్పటివరకూ జవాబు లేదు.అంటే దీన్నిబట్టి.. అలిపిరి దగ్గర నుంచే నిఘా నిద్రపోతోందని స్పష్టమవుతోంది. అసలు కొండపైకి వచ్చే చిన్న చిన్న వ్యాపారాలను, విజిలెన్స్ ఎప్పుడైనా తనిఖీ చేశారా? తట్టల వ్యాపారాలు రోజూ కొండపైకి ఏమి తీసుకువస్తున్నారని ఏనాడైనా తనిఖీలు చేశారా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు పాపవినాశనం ఉన్న ప్రాంతంలో, గంజాయి విరివిగా దొరుకుతున్నాయన్న ఆరోపణలొస్తున్నాయి. మరి అవి ఎక్కడి నుంచి వస్తున్నాయన్నది ప్రశ్న.

కాగా తిరుమల కొండ సన్నిధిలో బోటింగ్ చేయడంపై.. భక్తుల ఆగ్రహానికి సంబంధించిన వార్తలు మీడియాలో వచ్చాయి. ఆ తర్వాత టీటీడీ బోర్డు మీటింగ్ కూడా జరిగింది. కానీ దానిపై ఏ ఒక్క సభ్యుడూ టీటీడీ ఈఓ, ఏఈఓను నిలదీసిన పాపాన పోకపోవడమే ఆశ్చర్యం. దానితోపాటు బాలాజీనగర్‌లో పోలీసులే బయటపెట్టిన మద్యం బాటిళ్లపైనా ప్రశ్నిస్తే ఒట్టు. బహుశా వీటి గురించి ప్రశ్నిస్తే.. తమ కోటా టికెట్లకు అధికారులు ఎక్కడ కత్తెర వేస్తారోనన్న భయమే, వారి మౌనానికి కారణమన్న విమర్శలు భక్తుల నుంచి వినిపిస్తున్నాయి.

కొండపై జరుగుతున్న అపవిత్ర చర్యలపై ఒక్క సభ్యుడు కూడా ప్రశ్నించకుండా కేవలం టికెట్లు, దర్శనాలకే పరిమితం కావడం బట్టి..వారికి భక్తులతోపాటు, కొండపై పవిత్రతను కాపాడాలన్న చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతూనే ఉంది. కొంతమంది సభ్యులు తమ కోటాను, పీఏలకు కేటాయించారన్న విమర్శలు కూడా వినిపిస్తుండటం విచారకరం.

సరే.. టీటీడీ బోర్డులో ఎక్కువ మంది టీడీపీ సభ్యులు ఉండవచ్చు. అందువల్ల వారికి మొహమాటం ఉందనుకోవచ్చు. కానీ ప్రశ్నించే జనసేన పార్టీ, హిందుత్వంపై పేటెంట్ ఉన్న బీజేపీ సభ్యులు కూడా.. కొండపై జరిగే వ్యవహారాలను ప్రశ్నించకుండా, మౌనరాగం ఆలపించడమే ఆశ్చర్యం. ప్రధానంగా బీజేపీ సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, గతంలో టీటీడీ విధానాలపై విరుచుకుపడేవారు. కొండపై జరిగే అపవిత్రంపై గళమెత్తే వారు. కానీ ఇప్పుడాయనే బోర్డు సభ్యుడు. కానీ ఇప్పటివరకూ బోర్డు నిర్ణయాలను ప్రశ్నించినట్లు కనిపించలేదు. తాజాగా పాపవినాశనంలో బోటు షికారుపై భానుప్రకాష్‌రెడ్డి అగ్గిరాముడవుతారని భక్తులు భావించారు. బాలాజీనగర్‌లో దొరికిన మందుబాటిళ్లపై శివమెత్తుతారని అనుకున్నారు. కానీ ఎక్కడా ఇప్పటివరకూ చడీచప్పుడు లేదు. అటు బీజేపీ నాయకులు కూడా గత ఏడాది నుంచి టీటీడీ గురించి పెదవి విప్పడమే మానేయడం ఆశ్చర్యం.

అటు సనాతనధర్మ పరిరక్షకుడి అవతారమెత్తిన పవన్ కల్యాణ్‌పైనా.. ఈ అంశానికి సంబంధించి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాపవినాశనంలో బోటింగ్‌కు అనుమతి ఇచ్చిన అంశం ఇంత వివాదమవుతున్నా, ఇప్పటి వరకూ పవన్ ఎందుకు స్పందించలేదు? పైగా అటవీశాఖ కూడా ఆయన శాఖ పరిధిలోనిదే.

అదేవిధంగా కొండపైన ఉన్న బాలాజీనగర్‌లో మద్యం బాటిళ్లను స్వయంగా పోలీసులే పట్టుకున్న వైనంపై.. పవన్ సహజశైలి ప్రకారమయితే, ఈపాటికి అగ్గిరాముడవ్వాలి. అధికారులపై మూడో కన్ను తెరవాలి.

టీటీడీ అధికారులు భక్తులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయాలి. తన శాఖ పరిధిలోనిదే కాబట్టి, బోటింగుకు ఆదేశించిన అధికారిని సస్పెండ్ చేయాలి. యధావిధిగా టీటీడీ ఈఓ, ఏఈఓ నిర్లక్ష్యంపై శివమెత్తాలి. కానీ.. అందుకు భిన్నంగా పవన్ కల్యాణ్ మౌనరాగం ఆలపించడమే భక్తుల ఆశ్చర్యానికి కారణం.

విచిత్రంగా పాపవినాశనంలో బోటింగ్‌పై స్వామీజీలు, పీఠాధిపతులు కూడా మౌనంగా ఉండటం మరో వింత. వారితోపాటు హిందూ సంస్థలు కూడా ఆ వ్యవహారంతో తమకు సంబంధం లేనట్లు మౌనంగా ఉన్న వైనం భక్తులను విస్మయానికి గురిచే స్తోంది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
03
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 01, ఏప్రిల్ 2025

## క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే పవిత్ర "రంజాన్"

◆ **కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**

**అమరావతి, మహానాడు:** క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనలు కలయికే పవిత్ర రంజాన్ మాసం అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ పర్వదినం సంద ర్భంగా దేశం, రాష్ట్రంలో ఉన్న ముస్లిం సోదరులకు మంత్రి వాసంశెట్టి సుభాష్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లా ఆశీస్సులతో రాష్ట్రం సుఖ సంతోషాలతో తులతూగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. మైనార్టీ కుటుంబాల ఆర్థిక తోడ్పాటుకు



కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, మసీదుల నిర్మాణానికి నిధులు కేటాయింపు, మౌజన్, ఇమామ్లకు గౌరవ వేతనం, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాం లోనే అందించామని, రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేస్తూ ఇతరులకు సాయం చేస్తూ పండుగ జరుపుకొన్నారని, ఆ అల్లా ఆశీస్సులతో ప్రతి ఇంట సుఖ సంతోషాలు వెల్లి విరియాలని ఆ అల్లాను కోరుకుంటున్నానని మంత్రి సుభాష్ తెలిపారు.

## కష్టాల నుంచి గట్టెక్కిస్తున్న 'డబుల్ ఇంజను సర్కార్'

◆ **బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి**

**విజయవాడ, మహానాడు:** సమిష్టికృషితో 25 లక్షలకుపైగా సభ్యత్వ నమోదు చేయగలిగాం.. 21 వేల మందికి క్రియాశీలక సభ్యత్వం ఇచ్చాం.. 2 లక్షల 18 వేల మంది బూత్ స్థాయిల్లో కార్యకర్తలు పార్టీకి ఉన్నారని భారతీయ జనతాపార్టీ (బీజేపీ) రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. పురందేశ్వరి అధ్యక్షతన పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. సంస్థాగత అంశాలు, రాజకీయ కార్యాచరణపై, ఏప్రిల్ 6 పార్టీ ఆవిర్భావ దినోత్సవం, 14న అంబేద్కర్ జయంతి నిర్వహణపై చర్చతోపాటు పోలింగ్ బూత్ స్థాయిలో ఆరు కార్యక్రమాల నిర్వహణపై నేతలకు సూచనలు ఇచ్చారు. బీజేపై రాష్ట్రంలోనూ ప్రజాదరణ పెరుగుతోంది.. ప్రధాని మోదీ, బీజేపీ కార్యక్రమాలను ప్రజలు ఆశీర్వదిస్తున్నారు.. డబుల్ ఇంజను సర్కార్ ద్వారా ప్రగతి సాధ్యం అవుతోంది. అభివృద్ధికి తావులేకుండా వైసీపీ పాలన సాగింది. అప్పుల ఊబిలోకి రాష్ట్రాన్ని నెట్టేసింది. రహదారులను అధ్వాన్న స్థితికి చేర్చింది. విద్వేషం ఎక్కువై నోరు మెదిపితేనే అట్రాసిటీ కేసులు నమోదు చేశారు. ప్రజావేదిక కూల్చివేత విద్వేషంతో వైసీపీ తమ పాలన ప్రారంభించిందని పురందేశ్వరి విమర్శించారు. ఇంకా, ఆమె ఏమన్నారంటే.. ఒక్క కొత్తపెట్టుబడి కూడా రాష్ట్రానికి రాలేదు. బిడ్డలకు ఉపాధి దక్కలేదు. మద్యం మాఫియాతో వైసీపీ నేతలు భారీగా డబ్బులు చేసుకున్నారు. ఇసుక, మట్టిలోనూ అడ్డగోలుగా వ్యవహరించారు. బీజేపీ ఈ అంశాలపై గట్టిగా గళం వినిపించింది. తాము లేవనెత్తిన అంశాలపై ఇప్పుడు కేసులు నమోదువు తున్నాయి. తమ వాదన నిజం అని




నిరూపితమవుతోంది. ప్రజాగళమే బీజేపీ బలం. డబుల్ ఇంజను సర్కార్‌తో రాష్ట్రం గత ఐదేళ్ల కష్టాల నుంచి బయటకొస్తోంది. దేశానికి ఎన్డీయే కూటమి సుపరిపాలన అందిస్తోంది. రాష్ట్రం విషయంలోనూ మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమన్వయంతో ముందుకెళ్తున్నారు. ఆగిపోయిన పోలవరం ప్రాజెక్టుకు రూ.15 వేల కోట్లు ఇచ్చారు. అమరావతి రాజధానికి రూ.12,500 కోట్లు ఏడీబీ నుంచి, రూ.11వేల కోట్లు హడ్కో నుంచి ఇస్తున్నారు. గుంతలమయమైన రహదారుల బాగుకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. పంచాయతీరాజ్‌కు రూ.4,800 కోట్లు ఇచ్చారు. రూ.7,200 కోట్లు టాక్సు డివల్యూషన్ గా నిధులు విడుదల చేశారు. కేంద్రం వద్దకు వెళ్లి సీఎం చంద్రబాబు ఏం కోరితే వాటిని అర్థం చేసుకుని సహకరిస్తున్నారు.

రాష్ట్రం ప్రభుత్వం పీ 4 కార్యక్రమం ప్రారంభించింది. పీ 4లోని ముఖ్యమైన అంశాలు కేంద్ర ఆలోచన లక్ష్యాలలోనివే... పేదరిక నిర్మలనకు కేంద్రం కట్టుబడి



ఉంది. ఎంఎస్ఎంఈకి కేంద్రం సహకారం అందిస్తోంది. దేశంలోని 500 టాప్ కంపెనీలు కోటి మందికి ఉపాధి చూపాలని మోదీ కోరారు.

రాష్ట్రంలోని పేదలకు ధనవంతులు చేయూత ఇవ్వాలని సీఎం పిలుపునిచ్చారు. కేంద్రం, రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో సమాంతరంగా వెళ్తున్నాయి. మహాకూటమిలోని మూడు పార్టీల సమన్వయం బాగుంది. క్షేత్రస్థాయిలోనూ మూడు పార్టీలు కలిసి ముందుకు వెళ్తున్నాయి.

సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సన్నారెడి దయాకర్ రెడ్డి, బిట్రా శివన్నారాయణ, గారపాటి సీతారామాంజనేయ చౌదరి (తపనా ఫౌండేషన్), బీజేపీ మీడియా రాష్ట్ర ఇంఛార్జి పాతూరి నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ అన్నా క్యాంటీన్లు నడిపాం

◆ **ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట, మహానాడు:** స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద మూడేళ్ళుగా జగ్గంపేట శాసన సభ్యుడు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన దివంగత దిడ్డి వెంకట్రారాజు వెంకటరత్నం దంపతుల జ్ఞాపకార్థం వారి మనవలు చక్రవర్తి, వెంకట్రారాజు (చిన్న శ్రీను) ఆర్థిక సహాయంతో క్యాంటీన్ నడుస్తోంది. ఈ క్యాంటీన్‌కు టీటీడీ పాలక మండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూ సోమవారం ముఖ్యఅతిథిగా హాజరై, భోజనం వడ్డించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేసిందన్నారు. ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికక్కడే టీడీపీ నాయకులు, కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేశామని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా మూడేళ్ళుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జగ్గంపేట అన్న క్యాంటీన్ టెండర్లు



గెలిచారని, జగ్గంపేటలో ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని నెహ్రూ అన్నారు.

ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, యర్రంశెట్టి బాబ్జి, యల్లమిల్లి సీఎం, వేములకొండ జోగారావు, బద్ది సురేష్, తెలగ రెడ్డి భద్రరావు, కాటేపల్లి భద్రరావు, దేగల సత్తిబాబు, తెలగ రెడ్డి ప్రకాష్, దొమ్మ శ్రీను, వల్లభ శెట్టి కోటేశ్వరరావు, అర్జి రాంబాబు, తణుకు దుర్గారావు, చింతపల్లి భద్రం, కాపుగంటి బాబులు, దార్లంక నూకరాజు మల్లేపల్లి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## అనకాపల్లి - అచ్యుతాపురం రహదారి విస్తరణ పనులకు మంత్రి లోకేష్ శంకుస్థాపన

- పారిశ్రామిక సముదాయాలకు కనెక్టివిటీ పెంచడంలో ఈ రహదారి కీలకపాత్ర
- రూ.347 కోట్ల వ్యయంతో రెండేళ్లలో పూర్తిచేసే విధంగా ప్రణాళికలు
- యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు రహదారి విస్తరణ పనులు

**విశాఖపట్నం, మహానాడు:** అనకాపల్లి నుంచి అచ్యుతాపురం వరకు సుమారు 14 కి.మీ.ల పొడవైన రోడ్డు విస్తరణ పనులకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. యువగళం పాదయాత్ర సమయంలో ఈ ప్రాంత ప్రజలు రహదారి విస్తరణ చేపట్టాలని యువనేత లోకేష్ కు విన్నవించారు. ఆనాడు లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం డబుల్ రోడ్డుగా ఉన్న ఈ రహదారిని రూ.347 కోట్ల ఆసియా డెవలప్ మెంట్ బ్యాంక్ (ఎడిబి) ఆర్థికసాయంతో నాలుగు లైన్ల రహదారిగా విస్తరించనున్నారు. రెండేళ్ల కాలవ్యవధిలో చేపట్టే ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రధానంగా అచ్యుతాపురం జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ తోపాటు రెండు మైనర్ బ్రిడ్జిలు, 47 కల్వర్టులు నిర్మిస్తారు. ఈ ప్రాంతం విశాఖ-చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్, జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీ, స్పెషల్ ఎకనమిక్ జోన్‌లో భాగంగా రాంబిల్లి, అచ్యుతపురం, పరవాడ వద్ద అభివృద్ధి చేస్తున్న పారిశ్రామిక సమూహాలకు



దగ్గరగా ఉంది. దీంతో భవిష్యత్ ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని ఈరోడ్డు విస్తరణ చేపట్టాలని నిర్ణయించారు.

విస్తరణ ప్రాజెక్ట్ రోడ్డు అనకాపల్లి సమీపంలోని ఎన్‌హెచ్-16 జంక్షన్ వద్ద ప్రారంభమై అచ్యుతాపురం వద్ద ముగుస్తుంది. ఈ రహదారి హరిపాలెం రోడ్డు, పూడిమడక రోడ్డు వెంబడి నివాసాలు, పారిశ్రామిక సంస్థలు, మత్స్యకార గ్రామాలకు ప్రధాన కనెక్టివిటీని అందిస్తుంది. ఇది అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల్లో 5595.47 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేస్తున్న ఏపీసెజ్ కు ప్రధాన కనెక్టివిటీని అందిస్తుంది. అనకాపల్లి సమీపాన నక్కపల్లి వద్ద ఆర్సెలర్ మిట్టల్ సంస్థ రూ.1.4లక్షల కోట్లతో కొత్తగా నిర్మించతలపెట్టిన స్టీల్ ప్లాంట్‌కు కూడా కనెక్టివిటీని సులభతరం చేస్తుంది. ఈ రహదారి ఏపీసెజ్, 180 పరిశ్రమల చుట్టూ ఉన్న ఇతర కీలక పారిశ్రామిక ప్రాంతాలను జిల్లా ప్రధాన కార్యాలయానికి అనుసంధానించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

ప్రతిరోజూ లక్ష కంటే ఎక్కువ మంది ఉద్యోగుల రోజు వారీ రాకపోకలను సులభతరం చేస్తుంది. అచ్యుతాపురం, మునగపాక, అనకాపల్లి మండల నివాసితులకు ట్రాఫిక్ కష్టాలను తగ్గిస్తుంది. అనకాపల్లి - అచ్యుతాపురం రహదారి ఇరుకుగా ఉండి తరచూ రోడ్డుప్రమాదాలు జరుగుతుండటంతో రోడ్డు విస్తరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, యలమంచిలి టీడీపీ ఇన్‌ఛార్జి ప్రగఢ నాగేశ్వర రావు, హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ తాతయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో 250 కుటుంబాలు చేరిక

◆ **మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**

**సాలూరు, మహానాడు:** పాగులచెన్నూరు, పట్టుచెన్నూరు, తోనం పంచాయతీ పరిధిలోని 250 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ (టిడిపి)లో చేరాయి. ఈ చేరిక కార్యక్రమం రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు టీడీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి మంత్రి కండువాలు కప్పి, వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ, "టిడిపి ప్రభుత్వం ప్రజలకు న్యాయ మైన పాలన అందించేందుకు కట్టుబడి ఉంది. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, యువత భవిష్యత్ బాగుండేలా నిర్ణయాలు తీసుకోవడమే మా లక్ష్యం. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందు తుందని ప్రజలు గట్టి నమ్మకంతో టిడిపిలో చేరుతున్నారు" అని అన్నారు.

పార్టీలో చేరిన 250 కుటుంబాలు మాట్లాడుతూ, "ప్రజా సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రానికి సరైన దిశా నిర్దేశం చేయగల సామర్థ్యం టీడీపీకి మాత్రమే ఉంది. ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపే నాయకత్వం చంద్రబాబుది. ఆయన అనుభవం, టీడీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి ఎలా ఉండేదో మేం చూశాం. అందుకే మేం ఈ పార్టీతో కలిసి ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నాం." అని



పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు హాజరై, కొత్తగా పార్టీలో చేరిన వారిని అభినందించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ అన్ని విధాలుగా అండగా ఉంటామని నేతలు హామీ ఇచ్చారు.







## అర్జీలు స్వీకరించి, భరోసా ఇచ్చిన లోకేష్

◆ **విశాఖలో మంత్రి 60వ రోజు ప్రజాదర్బార్**

**విశాఖపట్నం, మహానాడు:** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తన రెండో రోజు పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 60వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న సామాన్య ప్రజానీకం నుంచి మంత్రి నారా లోకేష్ అర్జీలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా ఇతర రాష్ట్రాల మాదిరిగా రెగ్యులరైజేషన్ కాకుండా ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకాలను కేవలం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్(డీఎస్సీ నోటిఫికేషన్) పద్ధతిలో మాత్రమే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ ప్రత్యేక ఉపాధ్యాయ సమాఖ్య ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు.

సమైక్యాంధ్ర ఉద్యమ సమయంలో ఏపీఎస్ఆర్టీసీ నర్సీపట్నం డిపోలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తూ తన భర్త మరణించాడని, కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు బ్రెడ్ విన్నర్ స్కీమ్ వర్తింపజేస్తామని 2013లో యూనియన్ తో జరిగిన అగ్రిమెంట అమలుచేయకపోవడంతో తమ కుటుంబం రోడ్డున పడిందని విశాఖకు చెందిన కె.రమాదేవి మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. బ్రెడ్ విన్నర్ స్కీమ్ ను అమలుచేసి తమకు న్యాయం జరిగేలా చూడాలని విన్నవించారు. విశాఖ పెందుర్తి నియోజకవర్గం వేపగుంట జెడ్ పీహెచ్ స్కూల్ వెనుక ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గత వైసీపీ ప్రభుత్వ అండతో కబ్జా చేసి భవనాలు నిర్మించారని, ఆ స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని విశాఖకు చెందిన రేపర్తి రాజు విజ్ఞప్తి చేశారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదుచేసినప్పటికీ ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, రెవెన్యూ డీటీగా పనిచేసి రిటైర్డ్ అయినప్పటికీ ఏఎస్ఆర్ జిల్లా సమగ్ర



గిరిజన అభివృద్ధి సంస్థ ఐటీడీఏలో పనిచేస్తూ వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్న టి.అప్పారావు, ఈశ్వర్ రావులను తొలగించి అర్హులను నియమించాలని పాడేరుకు చెందిన ఎన్.శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు.


కార్పెంటర్ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్న తాము విశాఖ పెందుర్తిలోని సుజాత నగర్ టీచర్స్ లేఅవుట్ లో 150 గజాల స్థలాన్ని కొనుగోలు చేశామని, అయితే ఆ స్థలాన్ని అబిత్ రాజు అనే వ్యక్తి దౌర్జన్యం చేసి ఆక్రమించారని ఆర్.లక్ష్మి మంత్రి నారా లోకేష్ ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు.

అధికారులకు ఫిర్యాదుచేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాదారుల నుంచి తమ స్థలాన్ని కాపాడాలని విన్నవించారు.

ఇంజనీరింగ్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని విశాఖపట్నానికి చెందిన కె.సౌజన్య విజ్ఞప్తి చేశారు. ఆయా అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.







జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

4

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 01, ఏప్రిల్ 2025 ||


## రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేసిన మంత్రి ఫరూక్

**నంద్యాల, మహానాడు:** ఇక్కడి నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదివారం పంపిణీ చేశారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం రాజ్ టాకీస్ వద్ద ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సొంత నిధులతో రంజాన్ తోఫా కిట్లను అందజేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో గోస్పాడు మండలం, నంద్యాల మండలం, నంద్యాల పట్టణం పరిధిలోని ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను అందజేశారు. ఈ తోఫాలో ఒక నెలకు సరిపడా 10 రకాల నిత్యావసర సరుకులు ఉంచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.











# విశాఖను మరచిపోం...కష్టకాలంలో కన్నీళ్ళు తుడిచింది!

- బ్రాండ్ బాబుతో పాటు బ్రాండ్ విశాఖ కూడా తిరిగొచ్చింది!
- 10నెలల్లోనే రాష్ట్రానికి రూ.8లక్షల కోట్ల పెట్టుబడులు
- ఏపీ ఆర్థికాభివృద్ధిలో విశాఖపట్నం గుండెకాయ
- కనమిక్ పవర్ హౌస్‌గా వైజాగ్
- దేశంలో 5వ అతిపెద్ద ఆర్థికనగరంగా మహానగరం
- తాజ్ -వరుణ్ బే శాండ్స్ హెూటల్ శంకుస్థాపనలో మంత్రి లోకేష్

**విశాఖపట్నం, మహానాడు:**

బ్రాండ్ "బాబు" తిరిగి వచ్చాడు. దాంతోపాటు బ్రాండ్ వైజాగ్ తిరిగొచ్చింది... ఒక ప్రభుత్వంగా బ్రాండ్ వైజాగ్‌ను పునరుద్ధరించాలని మేం నిశ్చయించుకున్నాం. గత 10నెలల చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వంలో పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని పెంపొందించి, రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టగలిగాం, వ్యాపార అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించి, రాష్ట్రానికి పెద్దఎత్తున కంపెనీలను రప్పించగలిగామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ బీచ్ రోడ్డులో తాజ్ వరుణ్ గ్రూప్ ఆధ్వర్యాన వరణ్ బే శాండ్స్ పేరిట నూతనంగా నిర్మించతలపెట్టిన కొత్త అత్యాధునిక హెూటల్, ఆఫీస్ టవర్ కు మంత్రి లోకేష్ తల్లి భువనేశ్వరితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... వైజాగ్ ఎల్లప్పుడూ మా హృదయానికి దగ్గరగా ఉంటుంది. ఈ నగరం కేవలం ఒక అందమైన తీరప్రాంతం మాత్రమే కాదు, తెలుగుదేశం పార్టీకి కంచుకోటలాంటిది. దశాబ్దాలుగా వైజాగ్ మాకు అండగా నిలిచింది. ప్రపంచస్థాయి పెట్టుబడి గమ్యస్థానంగా విశాఖను అభివృద్ధి చేసేందుకు మేం కట్టుబడి ఉన్నాం.

నేటి ఈ కార్యక్రమం మా దార్శనికతకు నిదర్శనం.

తాజ్ వరుణ్ గ్రూప్ అధినేతలు, పరిశ్రమ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, ఈరోజు ఇక్కడకు వచ్చిన విశిష్ట అతిథులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. గత పాలకులు విధ్వంసక విధానాలతో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, వ్యాపార వాతావరణానికి అపారమైన నష్టాన్ని కలిగించారు. అప్పటి ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో ఎంతోమంది పెట్టుబడిదారులు పొరుగురాష్ట్రాలకు తరలివెళ్లారు. ప్రధాన ప్రాజెక్టులన్నీ



నిలిచిపోయాయి. గత ప్రభుత్వ తిరోగమన విధానాలు ఆర్థిక స్తబ్దతకు దారితీశాయి. ఫలితంగా రాష్ట్రంలో గణనీయమైన పెట్టుబడులు పెట్టాలని ప్లాన్ చేసిన లులు వంటి కంపెనీలు వెనక్కి వెళ్లిపోయాయి.

### విశాఖలో ఐటి ద్వారా 5 లక్షల ఉద్యోగాలు

అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో సైతం విశాఖ ప్రజలు మాకు అండగా నిలిచారు. 2019లో రాష్ట్రమంతటా ఎదురుగాలి వీచినా విశాఖలో మమ్మల్ని ఆదరించారు. చంద్రబాబునాయుడుని 53 రోజులు జైలులో నిర్బంధించినపుడు పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అన్నది మా నినాదం. వరుణ్ గ్రూప్ నిర్మిస్తున్న ఐకానిక్ టవర్స్ కేవలం విశాఖకే ఐకానిక్ కాదు, యావత్ భారతదేశానికి ఐకానిక్‌గా నిలవబోతోంది. గత అయిదేళ్లలో రాష్ట్రంలోని పారిశ్రామిక వేత్తలతోపాటు విశాఖప్రజలు ఎంతో ఇబ్బందిపడ్డారు. తమ అధినేత చంద్రబాబు నాయుడు రామతీర్థం వెళ్తుంటే డంపర్లు, టిప్పర్లు



అడ్డుపెట్టారు.

ఎయిర్ ఇండియా నుంచి త్వరలో రాష్ట్రానికి శుభవార్త రాబోతోంది. భారతదేశ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో విశాఖ రీజియన్ కీలకపాత్ర వహించబోతోంది. విశాఖను ఐటి హబ్‌గా అభివృద్ధిచేసి, రాబోయే అయిదేళ్లలో యువతకు 5 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. అన్నింటికంటే ముఖ్యమైన ఇన్ ఫ్రాస్టక్చర్ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, టూరిజం మంత్రి దుర్గేష్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. రాష్ట్రంలో రాబోయే 5 ఏళ్లలో 50వేల



హెూటల్ రూమ్‌లు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విశాఖ నగరంలో అత్యాధునిక సౌకర్యాలతో వరల్డ్ క్లాస్ క్రికెట్ స్టేడియం ఇప్పటికే అందుబాటులో ఉంది. భోగాపురం ఎయిర్ పోర్టు త్వరలో పూర్తికాబోతోంది. దేశంలో 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా విశాఖపట్నం అవతరించబోతోంది.

### ఇన్నొవేషన్, బిజినెస్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

విశాఖనగరాన్ని అతిథ్యం, వాణిజ్యం, ఆవిష్కరణల కేంద్రంగా మార్చే మా ప్రయాణంలో తాజ్ వరుణ్ గ్రూప్ కొత్త పెట్టుబడి మరో మైలు



రాయిగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ లో ?500 కోట్ల సంయుక్త పెట్టుబడి రాష్ట్రానికి రానుంది. ఆంధ్రప్రదేశ్ లో ప్రీమియం హెూటల్, గ్రేడ్ A ఆఫీస్ బ్లాక్ రెండూ కలిగి ఉన్న ఏకైక పెట్టుబడి ఇది. ఈ పరిణామం విశాఖ నగరం స్కైలైన్‌ను పునర్నిర్వచించడమేగాక లగ్జరీ, వ్యాపారం, ఆవిష్కరణలలో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుంది.

ఈ ప్రాజెక్ట్ ద్వారా ఫేజ్ 1లో 3,500 ప్రత్యక్ష ఉద్యోగాలు, అదనంగా 500 పరోక్ష ఉద్యోగాలను లభిస్తాయి. మన యువతకు జీవనోపాధి అవకాశాలు, వైజాగ్‌లో బలమైన ఆర్థిక వ్యవస్థకు పునాదికి దోహదపడుతుంది. ఈ ప్రాజెక్ట్ కేవలం ఒక లగ్జరీ హెూటల్ గా మాత్రమే కాకుండా భవిష్యత్తు ఔత్సాహికుల కోసం ఒక మంచి పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది.

యువ పారిశ్రామికవేత్తలు, ఐటీ నిపుణులు స్థాపించే స్టార్టప్‌లను ఇంక్యుబేట్ చేయడానికి ఆఫీస్ టవర్ ప్రత్యేక ప్రాంతాలను కలిగి ఉంటుంది. విశాఖ మహానగరం భారతదేశ భవిష్యత్తును నిర్దేశించే కొత్తతరం కంపెనీలకు కేంద్రబిందువుగా, ఆవిష్కరణల కేంద్రంగా ఉండాలని మేము కోరుకుంటున్నాం. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ టెక్నాలజీ, బిజినెస్ హబ్ గా మారే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. వేగవంతమైన పారిశ్రామికీకరణ కోసం స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం, పరిశ్రమలు అభివృద్ధి చెందగల డైనమిక్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాం.

### స్నేహపూర్వక విధానాలతో పెరిగిన నమ్మకం

ఆంధ్రప్రదేశ్‌లో మేం తిరిగి అధికారంలోకి వచ్చినప్పటి నుండి పెట్టుబడులను ఆకర్షించడానికి అవిశ్రాంతంగా కృషిచేస్తున్నాం. గత పది నెలల్లోనే ఆర్సెలర్ మిట్టల్, బీపీసీఎల్, టీసీఎస్, ఎన్టీపీసీ, ఎల్ జి, టాటా పవర్ వంటి అనేక ప్రధాన సంస్థలు ?8 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు, 5 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించడానికి ముందుకువచ్చాయి. ఈ పెట్టుబడులు మేం నిర్మిస్తున్న ప్రగతిశీల ఆంధ్రప్రదేశ్ కు నిదర్శనం. భారతదేశ మలిదశ ఆర్థికవృద్ధికి నాయకత్వం వహించేందుకు ప్రస్తుతం ఏపీ సిద్ధంగా ఉంది. చంద్రబాబు నేతృత్వంలో చేపడుతున్న స్నేహపూర్వక, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల కారణంగా పరిశ్రమదారుల్లో నమ్మకం పెరగడమేగాక ఎపి భవిష్యత్తుపై ఆశలు చిగురించాయి.

మా ప్రభుత్వంపై నమ్మకంతో విశాఖనగరాన్ని తమ తదుపరి పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా ఎంచుకున్న తాజ్ – వరుణ్ గ్రూప్ నాయకత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మేం మా ఎన్నికల మ్యానిఫెస్టోలో 20 లక్షల ఉద్యోగాలను కల్పిస్తామని రాష్ట్రప్రజలకు ధైర్యంగా వాగ్దానం చేశాం. ఇచ్చిన మాట నిలబెట్టుకునే దిశగా ప్రస్తుతం మేం అడుగులు వేస్తున్నాం. రాష్ట్రంలో సృష్టించబడే ప్రతి ప్రత్యక్ష ఉద్యోగం మరో నాలుగు పరోక్ష ఉద్యోగాలను సృష్టిస్తుంది.

ఇది రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడుతుంది. ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామిక పునరుజ్జీవనం కోసం మేం అనుసరిస్తున్న వ్యాపార అనుకూల విధానాలు... ఏపీని ఆవిష్కరణల కేంద్రంగా, స్థిరమైన ఆర్థికాభివృద్ధి దిశగా ముందుకు నడిపిస్తాయి. ఈ క్రమంలో విశాఖపట్నం ఎపికి గుండెకాయగా నిలుస్తుంది. ఇది ప్రారంభం మాత్రమే... రాబోయే రోజుల్లో విశాఖను మరింత పచ్చదనంగా, సంపన్నవంతంగా, ఎకనమిక్ పవర్ హౌస్ గా తీర్చి దిద్దేందుకు అందరం కలసికట్టుగా కృషిచేద్దామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

### విశాఖకే మణిహారంగా తాజ్ - వరుణ్ బీచ్ శ్యాండ్స్

హెరిటేజ్ గ్రూప్ ఎం.డి నారా భువనేశ్వరి మాట్లాడుతూ వరుణ్ గ్రూప్ ఆధ్వర్యాన నిర్మితం కానున్న తాజ్– వరుణ్ బే శ్యాండ్స్ హెూటల్ విశాఖనగరానికేగాక ఏపీకే మణిహారంగా నిలువబోతోందని తెలిపారు. వరుణ్ గ్రూప్ అధినేత ప్రభుకిషోర్ టీమ్ వర్క్ తో ఈ కొత్తప్రాజెక్టును విజయవంతంగా పూర్తిచేస్తారని అన్నారు. పదవులతో సంబంధం లేకుండా ప్రభు కిషోర్ తమ కుటుంబానికి ఎల్లవేళలా మా కుటుంబంపై అప్యాయత కనబరుస్తూ మద్దతుగా నిలిచారు, ఆయన వండర్ ఫుల్, డిసిప్లెయిన్ ఎంటర్ ప్రెన్యూర్ అని అన్నారు. ఎంతఎత్తుకు ఎదిగినా హుందాగా నిరాడంబరమైన జీవనాన్ని సాగిస్తూ సంస్థను విజయపథంలో నడిపిస్తున్నారని తెలిపారు.

ప్రభుకిషోర్ విజయంవెనుక ఆయన భార్య లక్ష్మి పాత్ర కీలకమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభుకిషోర్, ఎం.డి వరుణ్ దేవ్, డైరక్టర్ హర్ష, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, విశాఖ ఎమ్మెల్యేలు విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణ, ఏసీఏ మాజీ చైర్మన్ గంగరాజు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, తదితరులు పాల్గొన్నారు.







# ఎవరి పంచాంగం వారిదే!

మళ్ళీ ఎవరి పంచాంగం వారిదే! ఎవరికి గ్రహాలు అడ్డు రాలేదు! హైదరాబాద్ రవీంద్రభారతిలో రేవంత్ రెడ్డిని ఒక పంతులు కీర్తిస్తే, ఆటు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇంకో పంతులు కెసిఆర్ ను కెటిఆర్ ను కలిపి పొగడ్తల్లో ముంచెత్తారు! బిజెపి కార్యాలయంలో బండి సంజయ్, కిషన్ రెడ్డిలను ఆకాశానికి ఎత్తారు ఇంకో పంతులు గారు!

అటు బెజవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మరీ పీక్స్ పొగడ్తలు! కేసులు ఏమయ్యాయో ఏమో గానీ పద్మశ్రీ కైవసం చేసుకున్న మాడుగుల నాగ ఫణి శర్మ పంతులు గారు అందరికన్నా ఒకడుగు ముందుకేసి ఆరవ సారి కూడా చంద్రబాబు సిఎం అవుతారని జోస్యం చెప్పారు.

అన్నింట్లోను ఈ పంచాంగం కిక్ వేరయా! ఇటు వైసీపీ కేంద్ర కార్యాలయంలో కాబోయే ముఖ్యమంత్రి జగన్ అని ప్రకటించారు ఇంకో పంతులు! జనసేన కార్యాలయంలో తదుపరి ముఖ్యమంత్రి కొణిదెల వారే అని కీర్తించారు మరో పంతులు!

అన్నానని కాదు కానీ, పంచాంగం పార్టీ పార్టీకి, జెండా జెండాకు మారుతుందా? పంతులు పంతులుకు మారిపోతుందా? ఈ మాయ ప్రపంచంలో ఏది నిజం? ఏది అబద్ధం? ఒకే పంచాంగం ఉండాలిగా! వుంటుందిగా! ఎవరు చూసినా ఎవరు రాసినా ఆ రాశుల సంచారం బట్టి రాయాలిగా! ఎవరికైనా అదే కనిపించాలిగా!

ప్రజల గురించి ఎవ్వరు చెప్పరు! ఎవరు ఏర్పాటు చేసి వారికి సంభావన ఇచ్చేస్తే కీర్తించి పడేస్తారు! ఆ మాటలకు ఆ నేతలు మురిసిపోతారు! అఫ్ కోర్స్ ప్రేక్షకులు కూడా నవ్వుకుంటారనుకోండి! ఆ నవ్వులు పలు రకములు!

**- రవికుమార్**

# పారిశ్రామికవేత్తలను తయారు చేయడం అవసరం

- వ్యవసాయ రంగంలో సాంకేతికత ద్వారా మార్పులు తీసుకురావాలి
- వికసిత్ భారత్ ఎంటర్ప్రెన్యూర్ నెట్వర్క్ ను ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్:** భారతదేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మార్చే లక్ష్యంతో, పారిశ్రామికవేత్తల అభివృద్ధికి మార్గదర్శనం చేయడా నికి 'వికసిత్ భారత్ ఎంటర్‌ప్రెన్యూర్' సంస్థను హైదరాబాద్‌లో ప్రారంభించుకున్నాం.

ఈ దేశ యువత పరిశోధనలు చేయాలని, తమ స్వంత వ్యాపారాలను ప్రారంభించాలని ఆకాంక్షిస్తోంది. అలాంటి వారికి సరైన మార్గదర్శనం అవసరం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, అసెంబ్లీ కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో భారీ స్థాయిలో పారిశ్రామికవేత్తలను తయారు చేయడం అవసరం. వ్యవసాయ రంగంలో సాంకేతికత ద్వారా మార్పులు తీసుకురావాలి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్టార్టప్‌లను, యువ పారిశ్రామిక వేత్తలను బలంగా ప్రోత్సహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల నుండి రుణాలు, ఇతర అనుమతుల క్లియరెన్స్ ప్రక్రియలను సులభతరం చేసింది.

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల యువతకు వ్యాపారం ప్రారంభించేందుకు ప్రేరణ కల్పించేందుకు, శిక్షణ ఇవ్వడానికి 'వికసిత్ భారత్ ఎంటర్‌ప్రెన్యూర్' సంస్థ దోహదమవుతుంది. లక్షలాది ఉద్యోగ అవకాశాలను సృష్టించడమే ఈ సంస్థ లక్ష్యం.




ఈ సంస్థ కోసం పనిచేసిన అమర్ నాథ్, వారి టీంకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము. ఈ సంస్థ ద్వారా విద్యా ర్థులు తమ చదువు పూర్తైన తర్వాత వ్యాపార రంగంలోకి ప్రవేశించి, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి గొప్ప అవకాశం లభించనుంది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
5
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 01, ఏప్రిల్ 2025

## ప్రతి కార్యకర్తకు సభ్యత్వ కార్డు

◆ ఎమ్మెల్యే గోరంట్ల

రాజమహేంద్రవరం, మహానాడు: ప్రతి కార్యకర్తకు సభ్యత్వ కార్డు అందజేసేలా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ బాధ్యత తీసుకోవాలని రూరల్ శాసన సభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, టీడీపీ ఆరోగ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ తెలిపారు. సోమవారం సాయంత్రం గోరంట్ల వారి కార్యాలయంలో ధవళేశ్వరం క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జీలతో సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా గోరంట్ల రవిరామ్ కిరణ్ మాట్లాడారు. నియోజకవర్గంలో 57 వేల పైచిలుకు సభ్యత్వాలు నమోదు అయ్యాయని, సభ్యత్వాలను బూత్ వారీగా విభజించి 264 బూతులకు బూతు వారీగా పంపిణీ చేసినట్టు తెలిపారు.

ప్రతి ఒక్కరికి కార్డు పంపిణీ జరిగేలా క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ బాధ్యత తీసుకోవాలని తెలిపారు. అలానే కుటుంబ సాధికార



సారథులను నియమించాలని, ప్రతి 60 మంది ఓటర్లకు ఒక మహిళ, ఒక పురుషుడు సాధికార సభ్యులుగా నియమించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు మత్స్యేటి ప్రసాద్, ధవలేశ్వరం గ్రామ అధ్యక్షుడు పండూరి అప్పారావు, ఆళ్ల ఆనందరావు, తలారి మూర్తి, నీలి కోటేశ్వరరావు, ఏకబాబు, యూనిట్ ఇంచార్జలు, బూత్ ఇన్‌ఛార్జీలు, ఐ.టి.డి.పి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీలో చేరిన తానా పూర్వ అధ్యక్షుడు యార్లగడ్డ

విజయవాడ, మహానాడు: భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర కార్యాలయంలో ఎన్ ఆర్ ఐ, తానా పూర్వ అధ్యక్షుడు యార్లగడ్డ వెంకట రమణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి సమక్షంలో పార్టీలో చేరారు. పురందేశ్వరి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ పటిష్ఠం చేయడానికి యార్లగడ్డ కృషి చేయాలని పురందేశ్వరి కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయాలు నచ్చి పార్టీ లో చేరినట్టు వెంకట రమణ మీడియా ముందు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మీడియా రాష్ట్ర ఇన్‌ఛార్జి పాతూరి నాగభూషణం, నూతలపాటి బాల, తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం

◆ బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

పెనుకొండ, మహానాడు: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం అని మంత్రి సవిత అన్నారు. సోమందేపల్లి మండలం నాగినాయన చెరువు, గుడి పల్లి, తుంగొాడు, వెలిదడకల, నడింపల్లి పంచాయతీలోని నాయకులతో మంత్రి సమా



వేశం నిర్వహించారు. గ్రామాల్లో ఉన్న సమస్యల గురించి ప్రస్తావించారు. గ్రామాల వారీగా ఎలాంటి సమస్యలు ఉన్నాయన్నది ఆరా తీశారు. ఇప్పటికే అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు చేశామని మిగిలిన సమస్యలను ప్రాధాన్యం వారీగా పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ముఖ్య నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం అభివృద్ధికి ప్రభుత్వం కృషి

◆ రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

నూజివీడు, మహానాడు: పవిత్రతకు, త్యాగానికి, మత సామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. రంజాన్ సందర్భంగా నూజివీడు ముస్లిం సోదరులు ఈద్గా పవిత్ర ప్రాంగణానికి వెళ్లి జిల్లా, నూజివీడు ముస్లింలకు ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సుమారు 5 వేల మంది ముస్లిం సోదరులను ఈద్గా లో కలిసి పేరు పేరునా పలకరించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ



సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూజివీడు ఈద్గా అభివృద్ధి నిమిత్తం త్వరలో ప్రహరీ నిర్మిస్తున్నట్టు ప్రకటించారు.

నూజివీడు పట్టణంలో గల మసీదు అభివృద్ధి కి 3 ఫేసు విద్యుత్ వెంటనే మంజూరు చేయాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. మసీదు మత గురువుకు నెలసరి జీతం ప్రభుత్వం తరపున వచ్చే ప్రయత్నం చేస్తానని మంత్రి అన్నారు. ముస్లిం సోదరుల అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. ముస్లిం సోదరుల వక్ఫ్ బోర్డు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, మత పెద్దలు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఐచ్ఛిక సెలవు

అమరావతి, మహానాడు: ఏప్రిల్ 1వ తేదీ మంగళవారాన్ని ఐచ్ఛిక సెలవు దినంగా ప్రకటిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 637 ద్వారా సోమవారం ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి నివేదిక మేరకు ఈదుల్ ఫితర్(రంజాన్) పర్వదిన అనంతర రోజైన ఏప్రిల్ 1వ తేదీ మంగళవారం ఐచ్ఛిక సెలవు దినంగా ప్రకటిస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

## సూపర్ స్పెషాలిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల్లో 25 శాతం భర్తీ

◆ స్పెషల్ డ్రైవ్ ద్వారా 41 మంది నియామకం
◆ వారం ఇదే విధంగా అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల నియామకం
◆ సూపర్ స్పెషాలిటీలో 50 శాతం ఖాళీలను స్పెషల్ డ్రైవ్ ద్వారా భర్తీ చేయాలి
◆ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు జారీ

అమరావతి, మహానాడు: రాష్ట్రంలోని 20 ప్రభుత్వ సర్వజన ఆసుపత్రులు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న సూపర్ స్పెషలిస్ట్ పోస్టుల భర్తీకి భారీఎత్తున చేపట్టిన ప్రత్యేక నియామక డ్రైవ్ కింద, వివిధ విభాగాల్లో సూపర్ స్పెషలిస్ట్ అర్హత కలిగిన 41 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లను ప్రభుత్వం ఎంపిక చేసింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీకి వైద్య విద్య డైరెక్టరేట్ గత సోమవారం వాక్-ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. పత్రాల ధ్రువీకరణ తర్వాత, సంబంధిత విభాగాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌తో పాటు డీఎం, ఎంసిహెచ్ అర్హత కలిగిన 41 మంది వైద్యులను నియమించినట్టు డీఎంఈ సోమవారం ప్రకటించింది.

స్పెషల్ డ్రైవ్ కింద ఈ 41 మంది సూపర్ స్పెషలిస్ట్‌లను నియమించడంతో ఖాళీల్లో 25 శాతం మేర తగ్గింది. ఈ



రిక్రూట్మెంట్‌కు ముందు మంజూరైన 365 సూపర్ స్పెషాలిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ల మొత్తం పోస్టుల్లో 166 పోస్టులు అంటే 45 శాతం ఈ ప్రత్యేక నియామకానికి ముందు ఖాళీగా ఉన్నాయి. గత ప్రభుత్వం చెప్పుకున్నదానికంటే భిన్నంగా ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇటీవల నిర్వహించిన సమీక్షలో సూపర్ స్పెషాలిటీ కేటగిరీకి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల మొత్తం 682 పోస్టుల్లో 341 పోస్టులు (మొత్తం పోస్టులలో 50% ) ఖాళీగా ఉన్నాయని వెల్లడైంది. దీంతో ఆందోళన చెందిన ఆరోగ్య మంత్రి ఖాళీలను భర్తీ చేయడానికి ప్రత్యేక ప్రయత్నాలు చేయాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు గత వారం వాక్ ఇన్ ఇంటర్వ్యూను డీఎంఈ నిర్వహించింది.

మంజూరు చేసిన 157 అసోసియేట్ ప్రొఫెసర్ల పోస్టుల్లో 79 పోస్టులు (50%) ఖాళీగా ఉన్నాయి. 160 ప్రొఫెసర్ పోస్టులకు 60% ఖాళీగా ఉన్నాయి. ఈ లోటును భర్తీ చేయడానికి వచ్చే వారం అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని వైద్య విద్య డైరెక్టర్ తెలిపారు. టెరిషరీ ఆరోగ్య సంరక్షణ రంగంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్డియాలజీ, కార్డియో-థొరాసిక్ సర్జరీ, గ్యాస్ట్రో-ఎంటరాలజీ, సర్జికల్ గ్యాస్ట్రో-ఎంటరాలజీ, ఎండోక్రినాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, నియో-నేటాలజీ, పీడియాట్రిక్ సర్జరీ, సర్జికల్ ఆంకాలజీ, యూరాలజీ వంటి 12 విభాగాలలో సూపర్ స్పెషాలిటీ సేవల్ని ప్రభుత్వం అందిస్తోంది. సూపర్ స్పెషాలిటీ వైద్యులకు నెలకు రూ.30,000 అదనంగా ప్రోత్సాహకంగా ప్రభుత్వం చెల్లిస్తుంది.

## అరాచక శక్తులను ఉక్కుపాదంతో అణచివేస్తాం!

◆ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

పెనుకొండ, మహానాడు: రాజకీయ, వ్యక్తిగత కక్షల పేరుతో సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, అరాచక శక్తులను ఉక్కు పాదంతో అణచివేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత హెచ్చరించారు. వ్యక్తిగత ఘర్షణలకు రాజకీయ రంగు పులిమి సమాజంలో అల్లకల్లోలం సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అభివృద్ధికి, సంక్షేమానికి విఘాతం కలిగిస్తూ, హత్యలకు, దౌర్జన్యాలకు పాల్పడిన వారు ఎంతటివారైనా ఉపేక్షించొద్దని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ వి.రత్నకు మంత్రి సవిత ఆదేశించారు.

రామగిరి మండలం పాపిరెడ్డి పల్లిలో జరిగిన వ్యక్తిగత ఘర్షణలో కురుబ లింగమయ్య గాయపడి, అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. లింగమయ్య మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొస్తుండగా,



మార్గం మధ్యలో మంత్రి సవిత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఘర్షణలో లింగమయ్య మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘటనకు రాజకీయ రంగు పులమడం సరికాదన్నారు. ఈ మేరకు సోమవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు.

విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడు పాలనా దక్షతతో ఇపుడిపుడే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా జోరందుకున్నాయన్నారు. ఇటువంటి సమయంలో సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలకు తావే లేదన్నారు. అరాచక శక్తులను ఉక్కు పాదంతో అణచివేస్తామని హెచ్చరించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, సమాజంలో అశాంతికి కారణమయ్యే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీను మంత్రి సవిత ఫోన్లో ఆదేశించారు. అరాచక శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి గాసిప్ లూ నమ్మొద్దని, ప్రభుత్వానికి, పోలీసులకు సహకరించాలని మంత్రి సవిత కోరారు.

## శ్రీ సత్యసాయి జిల్లాలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త హత్య!

◆ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ సీఎం జగన్

తాడేపల్లి, మహానాడు: శ్రీ సత్యసాయి జిల్లా, రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం పాపిరెడ్డిపల్లికి చెందిన వైఎస్సార్సీపీ బీసీ కార్యకర్త కురుబ లింగమయ్య హత్యను మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్.జగన్మోహన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, చట్టబద్ధపాలన లేదని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. అధికారపార్టీ అన్యాయాలను ప్రశ్నించినందుకు, వారి దాడులను వ్యతిరేకించినందుకు వైఎస్సార్‌సీపీకి చెందిన బీసీ కార్యకర్తను టీడీపీ నాయకులు పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తల మీద, నాయకుల మీద దాడులు పరిపాటిగా మారాయన్నారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులు అధికారపార్టీ నాయకులతో



కుమ్మక్కయ్యారని, రాష్ట్రంలో వ్యక్తుల భద్రతకు భరోసా లేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు.

రామగిరి మండల ఉప ఎన్నికల్లో జరిగిన అరాచకాల వెనుక పోలీసుల వైఫల్యం తీవ్రంగా ఉందని, అధికార పార్టీ నేతల దారుణాలను అడ్డుకోవడంలో, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో బాధ్యతారాహిత్యం కారణంగానే ఈ ఘటనకు దారితీసిందన్నారు. రామగిరిలో వైఎస్సార్‌సీపీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు టీడీపీ నేతల దౌర్జన్యాలతో భయభ్రాంతులకు గురై ఎన్నికలను బహిష్కరించినా, పోలీసులు అధికార పార్టీకి వంతపాడుతూ పైగా వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు నమోదు చేయడం దుర్మార్గమన్నారు.

బడుగు, బలహీన వర్గాల వారిని కక్ష రాజకీయాలకు బలి చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని కచ్చితంగా చట్టంముందు నిలబెడతామని హెచ్చరించారు. కురుబ లింగమయ్య కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందన్నారు.

## రేవంత్ రెడ్డిపై దేశద్రోహం కేసు పెట్టాలి

◆ జాతీయ పక్షి నెమలిని చంపడం దారుణం
◆ ఆఖరికి తన భూ దాహానికి విశ్వవిద్యాలయాలు కూడా బలికాక తప్పడం లేదు.
◆ గుడి జోలికి బడి జోలికి వెళ్లినోడు పొడుగెళ్లినట్టు చరిత్రలో లేదు
◆ నెమళ్ల హింస విషయంలో, సెంట్రల్ యూనివర్శిటీ భూముల అక్రమ అంశం లో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి
◆ ప్రధాని కావాలని కలలు కంటున్న రాహుల్ గాంధీ తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలి
◆ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి



హైదరాబాద్: రాహుల్ గాంధీకి విశ్వవిద్యాలయాల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, దేశం పట్ల జాతీయ పక్షి పట్ల ఏ మాత్రం గౌరవం ఉన్నా, దేశభక్తి ఉన్నా రేవంత్ రెడ్డిని తక్షణమే సిఎంగా తొలగించాలి. ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు సర్వేలు చేసి, కన్నేసి పెట్టిన భూములను ఇప్పుడు సీఎం కాగానే కాజేస్తున్నాడు.

హెచ్ సీ యు లో గతంలో ఫుట్ బాల్ ఆడిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు అదే భూములనే కతం పట్టిస్తున్నాడు. సాక్షాత్తు జాతీయ పక్షే, జాతి సంపద అయిన యూనివర్శిటీ భూముల దోపిడీకి అడ్డం నిలిచి కాపాడే ప్రయత్నం చేస్తుంది. కానీ, ఆ నెమళ్లను సైతం రేవంత్ రెడ్డి గారు తమ బోల్డోజర్ల కింద తొక్కి కిరాతకంగా హత్య చేస్తున్నట్టు అనుమానంగా ఉంది.

తన భూ దాహం వల్ల ఉన్న ఊరులో చీకొట్టించుకున్న సిగ్గు రాకపోతే ఇంకేం లాభం? ఇప్పుడు పిల్లలు చదువుకునే యూనివర్శిటీ భూముల మీద పడ్డాడు. విద్యా వ్యవస్థను ఉద్ధరిస్తా అని ఉద్దేర ముచ్చట్లు చెప్పి, రేపు రేపు అన్ని విద్యాలయాలను అమ్మేసే కుట్రకు తెర లేపాడు. అందులో భాగంగానే ఉస్మానియా యూనివర్శిటీలో రోజుకో దొంగ సర్కులర్ జారీ చేస్తూ, ప్రశ్నించే వాళ్ళకు స్థానం లేకుండా చెయ్యాలని చూస్తున్నాడు. ఇప్పుడు గుట్టు చప్పుడు కాకుండా హెచ్‌సీయు భూములను అమ్మేసే పన్నాగం పన్నుతున్నారు.

సిగ్గులేదానే జీడిగింజ అంటే నల్లగా ఉన్నా నాకేం సిగ్గు అన్నట్టు, సాక్షాత్తు ముఖ్యమంత్రి కుర్చీలో ఉండి, రియల్ ఎస్టేట్ బిజినెస్‌మెన్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇది దేశ భవిష్యత్ కు సంబంధించిన విషయం, విశ్వవిద్యాలయాలు దేశ భవిష్యత్ నిర్మాణ కర్మాగారాలు. మేధావులను బుద్ధిజీవులను తయారు చేసి దేశానికి అందించే గొప్ప సంస్కార కేంద్రాలు అలాంటి విద్యాలయాల జోలికిపోయి తన పతనం తానే కొనితెచ్చుకుంటున్నాడు. రాహుల్ గాంధీ దీనిపై తక్షణమే స్పందించాలి. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా ఎమర్జెన్సీ పాలన తేవడమే మీ లక్ష్యమా చెప్పాలి. 130 కోట్ల భారతీయుల ఆత్మ గౌరవ ప్రతీక అయిన జాతీయ పక్షి నెమలిని చంపడం దారుణం. రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి. తక్షణమే రాజీనామా చేయాలి.

130 కోట్ల ప్రజల ఆత్మగౌరవ ప్రతీక జాతీయ పక్షి నెమలిని అత్యంత క్రూరంగా అర్ధరాత్రిలు అధికారికంగా హత్యలు చేయడం అత్యంత పాశవికం. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యం. సమైక్య పాలనలో సైతం, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో లేని నిర్బంధాలను కేవలం 15 నెలల పాలనలో ఉస్మానియాలో విద్యార్థి సంఘాలు అడుగుపెట్టకూడదని, సభలు సమావేశాలకు అనుమతి తప్పనిసరి అని ఎమర్జెన్సీని పోలిన నిబంధనలు తీసుకొచ్చారు.

ఈ యూనివర్శిటీ భూముల దోపిడీ, నెమళ్ళ హత్య విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని సీనియర్ ఐపీఎస్ అధికారితో స్వతంత్ర విచారణ జరిపించాలి. భారతదేశానికి ప్రధాని కావాలని కలలు కంటున్న రాహుల్ గాంధీ జాతీయ పక్షి హింస విషయంలో, యూనివర్శిటీ భూముల అంశంలో స్పందించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

## వక్ఫ్ అమెండ్మెంట్ బిల్‌పై చంద్రబాబుతో చర్చిస్తున్నాం...

◆ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తాం...
◆ ముస్లింల మనోభావాలు దెబ్బతినే అంశాలను చంద్రబాబు ప్రోత్సహించరు
◆ ముస్లిం సమాజం పై టీడీపీ ఈగ కూడా వాలనివ్వదు
◆ ముస్లిం సమాజాన్ని రక్షించుకునే బాధ్యత చంద్రబాబు తీసుకుంటారు
◆ ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ వెల్లడి

నెల్లూరు, మహానాడు: రంజాన్ పండుగ సందర్భంగా నగరంలోని బారాషహీద్ దర్గాలోని ఈద్గా లో జరిగిన ఈద్ కి నమాజ్ లో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, రూరల్ శాసన సభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, ప్రపంచ మానవాళి కోసం ప్రపంచ హితం కోసం 30 రోజులు కఠోర ఉపవాస దీక్షలు ఉండి ప్రపంచ దేశాలన్నీ ప్రజల కోసం ప్రార్థనలు చేశాయని తెలిపారు. మయన్మార్, ఇండోనేషియాలో వచ్చిన భూకంపాలు మనం చేసిన పాపాల మూలానేనని అన్నారు. ప్రపంచంలో మత కలహాలు ఎక్కువైపోయాయని, ఒకరి వ్యక్తిగత జీవితాల్లో మరొకరి జోక్యం ఎక్కువైపోయిందని పేర్కొన్నారు.

వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లుపై చంద్రబాబుతో చర్చిస్తున్నామని, ముస్లిం సమాజంపై ఈగ కూడా వాలకుండా చూసుకునే బాధ్యత తెలుగుదేశం పార్టీ చూసుకుంటుందని తెలిపారు. ముస్లింలను రక్షించుకునే బాధ్యత చంద్రబాబు నాయుడు తీసుకుంటారని అన్నారు. వక్ఫ్ బిల్లు అమెండ్మెంట్‌లు పూర్తిగా బయటకు రాలేదని, ముస్లింల మనోభావాలు దెబ్బతినే అంశాలను చంద్రబాబు ప్రోత్సహించరని వెల్లడించారు. చంద్రబాబుతో మరోసారి మాట్లాడి వక్ఫ్ అమ్మెండ్మెంట్ బిల్ గురించి కేంద్ర ప్రభుత్వంపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావాలో తీసుకొస్తామని భరోసా కల్పించారు.

06

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 01, ఏప్రిల్ 2025

## ముంబై ఆసుపత్రికి కొడాలి నాని

- గుండెలో మూసుకుపోయిన 3 కవాటాలు?
- బైపాస్ సర్జరీకి ఎయిర్ అంబులెన్స్‌లో తరలింపు



గుడివాడ, మహానాడు: మాజీ మంత్రి, వైసీపీ నేత కొడాలి నానిని ఆరోగ్య స్థితి విషమించటంతో మెరుగైన వైద్యసాయం కోసం ముంబైకి తరలించారు. కొద్దిరోజుల కిందట కొడాలి నాని తీవ్ర అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో వారం రోజులుగా నాని చికిత్స పొందుతూ సోమవారం డిశ్చార్జ్ అయ్యారు. పరిస్థితి విషమించటంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు ఆయనను సోమవారం ఉదయం ప్రత్యేక విమానంలో ముంబైకు తరలించారు. హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆస్పత్రిలో జీర్ణకోస సంబంధిత వ్యాధితో అడ్మిట్ అయ్యారు. ఆయనకు గుండె సంబంధిత వ్యాధి ఉన్నట్టు వైద్యులు నిర్ధారించారు. గుండెకు సంబంధించి మూడు వాల్వ్ పూడుకుపోయినట్టు ప్రచారం జరుగుతోంది. మాజీ సీఎం జగన్.. హైదరాబాద్‌లోని ఆస్పత్రి వైద్యులతో మాట్లాడిన సమయంలో ఈ విషయాన్ని తెలిపారంటున్నారు. దీనిపై హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో ప్రయత్నాలు ఫలించలేదు. ఈ స్థితిలో ఆయనను వెంటనే ఎయిర్ అంబులెన్స్‌లో ముగ్గురు డాక్టర్ల పర్యవేక్షణలో హైదరాబాద్ నుంచి ముంబైకి తరలించారు.



ఆరాధన అకాడమీ ఉగాది పురస్కారాల్లో భాగంగా గుంటూరు బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో వైద్య రంగం నుంచి అవార్డు అందుకున్న ప్రముఖ డెంటల్ డాక్టర్ బండ్ల రామ్ చంద్

## ఫెన్సింగ్ క్రీడలో ఎమ్మెల్యే సౌమ్య కుమారుడి ప్రతిభ

ఒరిస్సా రాష్ట్రం కటక్లో జరుగుతున్న 26వ జాతీయ సబ్ జూనియర్ అండర్ 14 బాల బాలికల ఫెన్సింగ్ పోటీలకు నందిగామ నియోజకవర్గం నుంచి క్రీడాకారులు సుహాస్, ప్రత్యూష, శేష ఎంపికయ్యారు. ఈ పోటీలలో



వ్యక్తిగత విభాగంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కుమారుడు ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. వీరికి అంతర్జాతీయ క్రీడాకారుడు గోగులమూడి విజయ్ కుమార్ శిక్షకుడిగా వ్యవహరిస్తున్నారు.

## క్రీడలతో మానసిక ఒత్తిళ్లు మాయం!

- ఏపీ ఎస్పీఎఫ్ కమాండెంట్ శంకర రావు.

అమరావతి, మహానాడు: శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని ఏపీ సెక్రటేరియట్‌లో ఎస్పీఎఫ్ పోలీసులకు ఆటల పోటీల నిర్వహించారు.ఏపీ ఎస్పీఎఫ్ డీజీ డాక్టర్ సీఎం త్రివిక్రమ్ వర్మ, ఐజీ బీవీ రామిరెడ్డిల సూచనలు మేరకు విజయవాడ జోన్ కమాన్ డెంట్ ముద్దాడ శంకర రావు ఆధ్వర్యంలో ఏపి సెక్రటేరియట్ సీఎస్ఓ పి.వి.ఎస్. ఎన్.మల్లికార్జున రావు వారి పర్యవేక్షణలో ఏపి సెక్రటేరియట్‌లో రెండు రోజులుగా వాలీబాల్, బాడ్మింటన్ ఆటలు పోటీలు నిర్వహించారు.


ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయవాడ జోన్ కమాండంట్ ముద్దాడ శంకర రావు మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో ఎంతో ఒత్తిడితో ఉండే స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది ఈ ఆటల పోటీల వల్ల వారు శారీరకంగా మానసికంగా ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటారని తెలిపారు. తద్వారా దైనందిన జీవితంలో మానసిక, శారీరక ఒత్తిడులకు అతీతంగా విధులు నిర్వహించగలుగుతారని పేర్కొన్నారు. అంతేగాక మరింత శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకునేందుకు క్రీడలు అన్ని విధాలా దోహదం చేస్తాయని శంకరరావు పేర్కొన్నారు. విజయవాడ డాక్టర్ అగర్వాల్ కంటి



ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించిన ఈ ఆటలు పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లుకు, విజేతలకు శంకర రావు ట్రోఫీలు, మెడల్స్,మెమెంటోలు, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ ఆటల పోటీలను విజయవంతంగా నిర్వహించిన సీఎస్‌వో పి.వి.ఎస్. ఎన్.మల్లికార్జున రావు ఇన్స్పెక్టర్స్ మల్లవరపు. వెంకటేశ్వర్లు, సింగూరు రమణలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి మేనేజర్ ఎం.రమణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యుగ + ఆది = యుగాది

యుగం అంటే ద్వయం అని అర్థం.ఉత్తరాయణ,దక్షిణాయన ద్వయ సంయుతమే యుగం. ఉగాది అనే మాట యుగానికి వికృత రూపమైన ఉగం నుండి పుట్టింది.యుగ + ఆది = యుగాది.



ప్రకృతితో మమేకమైన మనిషి... కాలాన్ని, ప్రకృతిని అనుసరించి వచ్చే ప్రతీ సందర్భాన్ని ఆహ్వానిస్తూ పండుగలు చేసుకుంటారు. శిశిరంలో వాడిపోయి,ఎండిపోయిన ప్రకృతి–వసంతంలో తిరిగి చిగుర్లు తొడుగుతూ పచ్చదనం మొదలయ్యే సందర్భాన్ని పురస్కరించుకొని చేసుకునే అద్భుతమైన పండుగే ఉగాది. మన తెలుగు వారే కాకుండా భారతదేశంలో అనేక ఇతర ప్రాంతాల్లో కూడా వివిధ రకాల పేర్లతో ఈ నూతన సంవత్సరాది ఉత్సవాలను జరుపుకుంటారు. తమిళులు పుత్తాండుగా, మళయాళీలు విషుగా,మరాఠీలు గుడి పడ్వాగా, సిక్కులు బైసాఖీగా ఈ పండుగను చక్కని సంప్రదాయ పద్ధతులతో చక్కగా జరుపుకుంటారు.

**ఉగాది పచ్చడి:** ఇదో షడ్రుచుల సమ్మేళన ప్రసాదం.ఆరు రుచుల కలయికతో అనారోగ్యా లను అంతం చేసే గుణం ఉగాది పచ్చడిలో ఉంటుందని పెద్దలు చెబుతారు.శాస్త్రవచనాల్లో దానికి నింబకుసుమ భక్షణం,అశోకకళికా ప్రాశనం అనే పేర్లు కూడా ఉన్నాయి. తీపి,ఉప్పు, చేదు,వగరు,పులుపు,కారం సమపాళ్లలో కలిపి ఈ పచ్చడిని తయారు చేస్తారు. తీపికి బెల్లం, ఉప్పునకు ఉప్పు,చేదుకు వేపపూత,వగరుకు మామిడి ముక్కలు,పులుపునకు చింత పండు,కారమునకు మిరియాలు ఉగాది పచ్చడిలో వాడు తారు. ఈ పచ్చడిని చైత్ర శుద్ధ పాడ్యమి మొదలు ఒక పక్షం రోజులు సేవిస్తే వాత,పిత్త, కఫములకు చెందిన రోగాలకు ఇదో దివ్య ఔషధంగా పనిచేస్తుందని ఆయుర్వేద వైద్యం దీన్ని పరిగణిస్తోంది.

తీపి,పులుపు,కారం,ఉప్పు, వగరు,చేదు లాంటివి కలగలసిన షడ్రుచుల సమ్మేళనమే జీవితం.అట్టి జీవితం ఈ సంవత్సరంలో మరింత శుభమయంగా, ఆనందమయంగా కొనసాగాలని ప్రార్థిస్తూ..

**- కె.వి.కృష్ణయ్య, ఏపిజీఓస్ అధ్యక్షుడు**

## ప్రతిభకు పురస్కారాలే ప్రోత్సాహకాలు

- కస్టమ్స్,సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి

గుంటూరు, మహానాడు: మూడు దశాబ్దాలుగా విశిష్ట వ్యక్తులకు, కళాకారులకు పురస్కారాలు అందచేస్తున్న గుంటూరులోని ప్రముఖ సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ ఇ.వి.వి.యువ కళావాహిని ఈ యేడాది విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పురస్కారాన్ని కస్టమ్స్, సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి (ఐ.అర్.ఎస్) కి అందచేసారు.

బ్రాడిపేటలోని ఒక హోటల్లో జరిగిన కార్యక్రమంలో కళావాహిని అధ్యక్షుడు వెచ్చా కృష్ణమూర్తి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఏల్చూరి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా కమిషనర్ నరసింహారెడ్డి ని ఉగాది విశిష్ట సేవా పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...ఉగాది పురస్కారం వ్యక్తిత్వానికి, నిబద్ధతకు సూచిక అని, ఇది మరింత బాధ్యతగా తమ ఉద్యోగంలో ముందుకు సాగటానికి దిక్సూచిగా పనిచేస్తుందని పేర్కొన్నారు.

వ్యక్తి పురోభివృద్ధికి ప్రోత్సాహకాలుగా పురస్కారాలు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రభుత్వం అందించే అవార్డులు, సేవా సంస్థలు అందించే పురస్కారాలు ఉద్యోగుల ఉన్నతికి ప్రేరణ ఇస్తాయన్నారు. ఈ ఉగాది ఉషస్సులు నింపాలని, సత్ఫలితాలు ఇవ్వాలని కమిషనర్ ఆకాక్షించారు.

ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఏల్చూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కమిషనర్ నరసింహారెడ్డి ఉద్యోగ విధులతో పాటు, సామాజిక సేవకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటు, అవయవదాన అంగీకార పత్రాల సేకరణ, వరద బాధితులను ఆదుకొనుట, స్వచ్ఛత కార్యక్రమాల నిర్వహణ వంటి సేవా కార్యక్రమాలను కమిషనర్




నిర్వహించటం జి.ఎస్.టి శాఖకు గర్వ కారణమన్నారు.

నిష్ణాతులైన, ప్రతిభ కలిగిన అధికారులను సత్కరించి, గౌరవించుకోవడం ఆనాది గా వస్తున్న తెలుగు సంప్రదాయమన్నారు. అందుకు జి.ఎస్.టి కమిషనర్ అన్ని విధాలుగా అర్హులన్నారు.

వెచ్చా కృష్ణమూర్తి మాట్లాడుతూ..ఉద్యోగ రంగంలో చూపిన అసాధారణ ప్రతిభ, సామాజిక సేవా రంగాలలో చేసిన కృషికి గుర్తింపుగా కమిషనర్ నరసింహారెడ్డికి తెలుగు ఉగాది పురస్కారాన్ని అందచేస్తున్నామన్నారు. సేవ, సంస్కారం, క్రమశిక్షణ, నిజాయితీ తో వ్యవహరించే అధికారులకు ప్రేరణ ఇవ్వడమే ఉగాది పురస్కార లక్ష్యమన్నారు. భవిష్యత్‌లో ప్రభుత్వ కీర్తిని ఇమిడింపచేసేలా కమిషనర్ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలని ఆకాక్షించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ, సామాజిక రంగాలలో కమిషనర్ చేసిన సేవలను సన్మాన పత్రంలో నిర్వాహకులు విశదీకరించారు. ఇది సమర్ధత కు, ప్రతిభ కు ఇచ్చిన ప్రశంస గా వారు పేర్కొన్నారు. తొలుత వేద పండితుల సమక్షంలో కమిషనర్ కు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో కళావాహిని సభ్యులు టి. ఎల్.వి ఆంజనేయులు, ఉటుకూరు సుబ్బారావు, షరాబు కృష్ణ, ఏల్చూరి సత్యనారాయణ, చిట్టిప్రోలు రఘు, పి.కిరణ్, గార్లపాటి సత్యనారా యణ జి.ఎస్.టి అధికారులు మధుసూదనరెడ్డి, లక్ష్మీనారాయణ, వి.వెంకటేశ్వర రావు, ఎం. నాగరాజు, రవి కుమార్ చీదేళ్ళ ఈశ్వరరావు, గాదె శ్రీనివాసరెడ్డి, చిట్టే వెంకటేశ్వరరావు, కాకర్ల, పూర్ణసాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా

- స్వర్గీయ 'వల్లూరి సురేష్' మృతి పార్టీకి తీరని లోటు
- సంతాప సభలో మంత్రి వాసంశెట్టి సుభాష్

రామచంద్రపురం: కష్టకాలంలో,ఆపదలో ఉన్న ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. నెలపర్తిపాడు గ్రామంలో ఇటీవల అకాల మరణం పొందిన తెలుగుదేశం పార్టీ నాయకులు స్వర్గీయ వల్లూరి సురేష్ బాబు (నీటి సంఘం అధ్యక్షులు) సంతాప సభ సోమవారం కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అధ్యక్షతన జరిగింది.

ఈ సంతాప సభలో మంత్రి సుభాష్ తో పాటు రామచంద్రపురం నియోజవర్గంలోని ఎన్డీఏ కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వల్లూరి సురేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. అనంతరం జరిగిన సంతాప సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ మంచి సౌమ్యుడుగా, అందరివాడుగా పార్టీ కోసం అలుపెరగని కృషి చేసిన వల్లూరి సురేష్ సేవలు చిరస్మరణీయమన్నారు. సురేష్ అకాల మరణం తనను ఎంతగానో బాధించిందని, కుటుంబ యజమానిని కోల్పోయిన కుటుంబానికి తాము ఎప్పుడు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

కూటమి పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ మంచి వ్యక్తిత్వం, ముక్కుసూటి



తనం, అందరితో కలిసిపోయే స్వభావం ఉన్న వల్లూరి సురేష్ తమ మధ్య లేరన్న చేదు నిజాన్ని జీర్ణించుకోలేకపోతున్నామన్నారు.

## రాజీవ్ యువ వికాసం ప్రతిష్టాత్మక పథకం

- 9వేల కోట్లు వెచ్చిస్తున్నాం
- ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు స్వీకరణ పొడగింపు
- వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్:రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. సోమవారం సాయంత్రం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు సూచనలు చేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుందని, అధికారులు అంతా మనసుపెట్టి పనిచేయాలని, నిరుద్యోగులకు సేవ చేసే భాగ్యం ఈ పథకం ద్వారా అధికారులకు కలుగుతుందని డిప్యూటీ సీఎం సూచించారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు



చేయలేదన్నారు.

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రాజెక్ట్ ఇది అని వివరించారు. ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకునేందుకు యువత కష్టపడ్డారు. చిన్న పొరపాటు వచ్చిన అధికారులు వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ, ఈడబ్ల్యుఎస్ అన్ని వర్గాల గురించి ఆలోచించి మొదటిసారి చేస్తున్న స్వయం ఉపాధి పథకం ఇది అన్నారు.

గతంలో మంజూరీ అయినా చివరి వరకు నిధులు విడుదల చేయలేదని అన్నారు. ధరఖాస్తుధారులు ఎంపీడీఓ కార్యాలయాలు, మునిసిపాలిటీలో నేరుగా ధరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. మంత్రులు జిల్లాలకు వచ్చినప్పుడు పథకానికి సంబంధించిన ప్రగతి సమాచారం అందించి వారి నుంచి సలహాలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యేలకు పథకానికి సంబందించిన పూర్తి సమాచారాన్ని అందించాలని ఆదేశించారు.

వరుస సెలవుల నేపథ్యంలో ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు గడువు పెంచాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2న అర్హులకు శాంక్షన్ లెటర్లు ఇవ్వాలని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి జిల్లాలో ఒక యువ అధికారిని నియమించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.


## అసమర్థతను నిజాయితీగా ఒప్పుకున్న పవన్ కళ్యాణ్

- జీవితాంతం సీఎం చంద్రబాబు కోసం సేవ చేస్తానన్న పవన్
- లోకేష్ నుంచి ప్రతినెలా ప్యాకేజీరాజా పవన్‌కు వాటాలు
- 'పీ4-జీరో పావర్టీ' పేరుతో బాబు తాజా పబ్లిసిటీ స్టంట్
- రాష్ట్రంలో చంద్రబాబు, పవన్‌లవే 'బంగారు కుటుంబాలు'
- పేదల జీవన ప్రమాణాలను పెంచే బాధ్యత ప్రభుత్వానిది
- దీని నుంచి తప్పుకున్నందుకే చంద్రబాబు పీ4 హంగామా
- మాజీ మంత్రి, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు

గుంటూరు: కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'పీ4-జీరో పావర్టీ' కార్యక్రమం చంద్రబాబు తాజా అతిపెద్ద పబ్లిసిటీ స్టంట్ అని మాజీ మంత్రి, వైయస్‌ఆర్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు మండిపడ్డారు. గుంటూరు క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మార్గదర్శి–బంగారు కుటుంబంలో మార్గదర్శి అంటే రామోజీరావుకు చెందిన ఆర్థిక నేరాలతో కోర్ట్ కేసులు ఎదుర్కొంటున్న సంస్థే గుర్తుకు వస్తోందని అన్నారు. అలాగే ఈ రాష్ట్రంలో ప్రజలను దోచుకుని బాగుపడుతున్న బంగారు కుటుంబాలు ఏవయ్యా అంటే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల కుటుంబాలే జ్ఞాపకం వస్తున్నాయని ధ్వజమెత్తారు.

ఉగాది రోజు చాలా ఆర్భాటంగా శాసనసభ సమీపంలో పీ4-జీరో పావర్టీ, 'మార్గదర్శి–బంగారు కుటుంబం' పేరుతో సీఎం చంద్రబాబు సుదీర్ఘమైన సమావేశం నిర్వహించారు. పీ4 కాన్సెప్ట్ అద్భుతమైనదని, ఏపీలో పేదరిక నిర్మూలకు ఇది దోహదపడుతుందని, ఇది తన ఆలోచనల నుంచే పుట్టిందని చంద్రబాబు చెప్పుకున్నారు. ఈ రాష్ట్రంలో చంద్రబాబు రోడ్లపై కొత్త టోల్‌గేట్లు పెడుతున్నారు. ప్రభుత్వరంగంలో నిర్వహించాల్సిన మెడికల్ కాలేజీలను, గ్రామీణ రహదారులను కూడా పీ4 పేరుతో ప్రైవేట కరిస్తున్నారు. వీటి ద్వారా ఆదాయాన్ని ఆర్జిస్తామని చెబుతున్నారు.

గతంలో ఉమ్మడి ఏపీలో 58 ప్రభుత్వరంగ కార్పోరేషన్‌లను ప్రైవేటీకరించిన ఘనత చంద్రబాబుదే. మొత్తం వ్యవస్థను ప్రైవేటీకరించాలనే ఉద్దేశంతోనే చంద్రబాబు పాలన సాగుతోంది. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ అన్నారు. సంపదను సృష్టించి పేదలకు పంచుతాను అన్నారు. పదినెలలు అవుతోంది, సంపద సృష్టి లేదు. ఇప్పుడు ధనవంతులను తీసుకువచ్చి, వారిని పేదలకు మీ సంపదను పంచండి అని చెబుతున్నాడు. పేదరిక నిర్మూలన చేయాల్సిన బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పుకుంటోంది. పేదరిక నిర్మూలన అంటే ఆ ప్రాంత ప్రజల జీవనోపాధులను మెరుగుపర చడం, ఉచిత విద్య, వైద్యం, వారికి పని కల్పించడం.



ఇటువంటి బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుంది. దీనిని గత ప్రభు త్వంలో వైయస్ జగన్ అమలు చేసి చూపించారు. పేదల బతుకుల్లో వెలుగులు నింపేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారు. ప్రభుత్వం ఎంతో బాధ్యతగా పేదలను ఆర్థిక స్వావలంభన దిశగా నడిపించే కార్యక్రమాల్లో భాగస్వాములను చేశారే తప్ప చంద్రబాబులా ఆ బాధ్యత నుంచి పారిపోయే కార్యక్రమం చేయలేదు.చంద్రబాబు తాజా కాన్సెప్ట్ ప్రకారం పేదలను ఆదుకోవడం ప్రైవేటు వ్యక్తుల బాధ్యత. దీనికోసమే మెగా కృష్ణారెడ్డి, గ్రీన్‌కో వంటి సంస్థలను నిర్వహిస్తున్న చలమలశెట్టి సునీల్, సజ్జన్ గోయంకా వంటి పారిశ్రామికవేత్తలు, కాంట్రాక్టర్‌లను తీసుకువచ్చి వేదికపైన కూర్చో బెట్టారు. వీరిద్వారా రాష్ట్రంలోని ప్రజలను బంగారు కుటుంబాలుగా తయారు చేస్తానంటూ ప్రకటించారు. పేదలకు ప్రభుత్వం సంక్షేమాన్ని అందిస్తుందని ఆశించి కూటమి పార్టీలకు ఓట్లు వేస్తే, వారిని నట్టేట ముంచుతున్నారు. ఏదో ఒక విధంగా తన కుమారుడిని రాజకీయాల్లో ల్యాండ్ చేసి, సీఎంను చేయాలన్నదే ఆయన లక్ష్యం. తాజాగా రూ.26వేల కోట్లు రుణంగా అమరావతి కోసం తీసుకువస్తున్నారు. ఈ సొమ్మును ఆయనకు చెందిన బంగారు కుటుంబాలకు పరుస్తారు. వారి నుంచి కమీషన్లు దండుకుంటారు.

### ప్యాకేజీ రాజా పవన్ కళ్యాణ్

తనకు సత్తా లేదని, చంద్రబాబుకు మాత్రమే సత్తా, పాలనా సామర్థ్యం ఉందని, ఆయన జీవితాంతం సీఎంగా ఉండాలని, తాను కింద ఉండి సేవ చేస్తానని స్వయంగా పవన్ కళ్యాణ్ ప్రకటించుకున్నారు. మరోవైపు పవన్ అభిమానాలు తమ నాయకుడు సీఎం కావాలని అరుస్తుంటారు. ఇది పవన్ కళ్యాణ్ వింటే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారు. పవన్ కళ్యాణ్ స్వయంగా తనకు సామర్థ్యం లేదు, చంద్రబాబు మాత్రమే సమర్థుడు అని చాటారు. అలాంటప్పుడు సీఎం కావాలని పవన్ అభిమానులు ఎలా అనుకుంటారు?

ఈ సందర్భంగా సీ.నారాయణరెడ్డి రాసిన ఒక గేయం ఈ సందర్భంగా గుర్తుకు వస్తోంది. 'కరగనిదే కొవ్వొత్తి కాంతిని ఎలా ఇస్తుంది... మరగనిదే నీరు ఎలా మబ్బురూపు దాలుస్తుంది.. నలగనిదే అడుగులు ఎలా నర్తించబడతాయి... మలచనిదే రాయి ఎలా శిల్పంగా మారుతుంది...?' సామర్థ్యం పెంచుకునే ప్రయత్నం చేసే ఆలోచనే పవన్ కళ్యాణ్‌కు లేదు. జనసేన సైనికులు, కాపు సోదరులు దీనిని అర్థం చేసుకోవాలి.

ఎక్కడా పవన్ కళ్యాణ్ అసమర్థుడు అని మేం అనడం లేదు. ఆయనే తనకు పాలించే సత్తా లేదని, సీఎంగా చంద్రబాబు మాత్రమే సమర్థుడు అని చాటుతున్నాడు. పవన్ కు ప్రతినెలా ప్యాకేజీ బ్రహ్మాండంగా అందుతోంది. అందువల్ల ఆయన తనకు సత్తా లేదు, ప్యాకేజీ తీసుకోవడం, చంద్రబాబుకు సేవచేయడం చాలు అని అనుకుంటున్నారు. ప్రభుత్వంలో వసూళ్ళు, బదిలీలు, కమీషన్లు అన్నీ నారా లోకేష్ చేస్తున్నారు. దీనిలోంచి ప్యాకేజీ రాజా పవన్ కళ్యాణ్‌కు వాటా పంపుతున్నారు.ఉగాది సందర్భంగా పీ4 కార్యక్రమం జరుగుతూ ఉంటే నారా లోకేష్ కనిపించలేదు. క్రికెట్ మ్యాచ్ చూయడానికి వెళ్ళాడు.

ప్రతి వారంలో రెండు రోజులు శని, ఆదివారాలు విరామం. రెండు వారాలకు ఒక సారి చంద్రబాబుకు విరామం. ఇక పవన్ కళ్యాణ్ ఎప్పుడు పనిలో ఉంటారో, ఎప్పుడు విరామంలో ఉంటారో తెలియదు. మొన్న నడుంనొప్పి అన్నారు. రెండు రోజులు కలెక్టర్ల మీటింగ్‌కు రాలేదు. మళ్ళీ నిన్న కనిపించారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 01, ఏప్రిల్ 2025 ‖

# బహుభాషల అధ్యయనం ఎంతో మేలు

◆ సిలికానాంధ్ర ఉగాది వేడుకల్లో యార్లగడ్డ

**అమెరికా:** విభిన్న భాషలు నేర్చుకోవడం వ్యక్తిగతంగా ఎంతో ప్రయోజనకర మని, దానివల్ల భాషకు ప్రత్యేకమైన ప్రయోజనం ఉండబోదని విశ్వ హిందీ పరిషత్ జాతీయ అధ్యక్షుడు, పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పేర్కొన్నారు.

అమెరికా బే ఏరియాలో సిలికానాంధ్ర నిర్వహించిన ఉగాది వేడుకల్లో యార్లగడ్డ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన త్రిభాషా సూత్రం జాతీయ ఐక్యతకు సహాయ పడుతుందని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈ ప్రతిపాదనలో హిందీని తప్పనిసరి చేయలేదని, అయితే మాతృభాషతో పాటు మరో భారతీయ భాషను అధ్యయనాన్ని ప్రోత్సహించడమే దీని ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.

ఏ భాషను నేర్చుకోవాలనేది పూర్తిగా తల్లిదండ్రులు, విద్యార్థులు, ఆయా రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని అన్నారు. భారతీయ సంస్కృతి, తెలుగు సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల




పరిరక్షణలో ప్రవాసాంధ్రులు చేస్తున్న కృషిని లక్ష్మీప్రసాద్ ప్రశంసించారు. విదేశాల్లో నివసిస్తున్నా, తమ మూలాలను మరవకుండా, యువతరానికి తెలుగు సంస్కృతిని అందించేందుకు సిలికానాంధ్ర చేస్తున్న సేవలను ఆయన అభినందించారు.

# రంజాన్ నియమాల ద్వారా ఎన్నో నేర్చుకోవచ్చు

## ముస్లింలతో కలిసి ఈద్గా ప్రార్ధనలో పాల్గొన్న పెమ్మసాని

**గుంటూరు,మహానాడు:**
పవిత్ర రంజాన్ మాస ఉపవాసం, నియమ నిష్ఠలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ముస్లిం సోదర, సోదరీమణులు పాటించే ఉపవాస దీక్షల వల్ల పేదవాడి ఆకలి ఇబ్బందిని అందరూ తెలుసుకునే అవకాశం





ఉంది. కోపం, ఆవేశం, స్వార్ధం అనే ఎన్నో దుర్గుణాలను మనిషికి ఎలా దూరంగా ఉంచాలి అనేది ఈ రంజాన్ పవిత్ర మాసం స్పష్టం చేస్తుంది.' అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు తెలిపారు. గుంటూరులోని రమేష్ హాస్పిటల్, ఆంధ్ర ముస్లిం కళాశాల ఆవరణలో సోమవారం జరిగిన ఈద్గా ప్రార్ధనలకు ఆయన హాజరయ్యారు.

ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధనలు చేసిన అనంతరం పెమ్మసాని గారికి మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు జరిపి ఆశీర్వాదం అందజేశారు. అనంతరం పెమ్మసాని గారు మాట్లాడుతూ కఠోర ఉపవాస దీక్షలను ముగించుకొని పవిత్ర రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు.





**స్నిగ్ధ ఆయుర్వేద వైద్య శాల సిల్వర్ జూబ్లీ వేడుకలు స్నిగ్ధ ఆయుర్వేద వైద్యశాల ప్రాంగణము పుత్తూరు నందు ఫౌండర్ డాక్టర్ కె.శివరామ గోపాలన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గౌరవ అతిథులుగా పత్తిపాడు శాసనసభ్యులు రామాంజనేయులు గుంటూరు తూర్పునియోజకవర్గ శాసనసభ్యులు నసీర్ అహ్మద్, వల్లూరు జయప్రకాశ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.**

# జీరో పావర్టీ - పి4తో పేదరికం నిర్మూలన

◆ కూటమి సర్కారు సరికొత్త ప్రయోగం

**అమరావతి, మహానాడు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2029 నాటికి పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఒక కీలక ముందడుగు పడింది. అదే 'జీరో పావర్టీ – P4' ప్లాట్ ఫామ్.

స్వర్ణ ఆంధ్ర@2047 లక్ష్య సాధనలో భాగంగా, ప్రజలు ఆర్థిక అభివృద్ధికి చురుకైన సహకారులుగా, ప్రత్యక్ష లబ్ధిదారులుగా ఉండేలా




చూసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'జీరో పావర్టీ–పీ4 (పబ్లిక్–ప్రైవేట్–పీపుల్ పార్టనర్‌షిప్)'ను రూపొందించింది. జీరో పావర్టీ – P4 లో భాగంగా ప్రభుత్వం సమాజంలో ఆర్థికంగా సంపన్నమైన (మార్గదర్శి) వారు పేద కుటుంబాలను(బంగారు కుటుంబం) ఆదుకోవడానికి మద్దతు ఇవ్వడానికి, మార్గదర్శకత్వం చేస్తారు. తద్వారా వారిని పేదరికం నుండి పైకి తీసుకురావడానికి పై కార్యక్రమం మార్గాలను సృష్టిస్తోంది. సమ్మిళిత ఆర్థిక వృద్ధి,పేదరిక నిర్మూలన, స్వర్ణాంధ్ర నిజమైన దార్శనిక తను గ్రహించడంలో ప్రభుత్వ నిర్ణయం ఒక కీలకమైనదని చెప్పవచ్చు.బంగారు కుటుంబం లేదా కుటుంబాలకు మార్గదర్శకత్వం, మద్దతు ఇవ్వడానికి మార్గదర్శిని ప్రోత్సహించడం ద్వారా సామాజిక–ఆర్థిక అసమానతలను తగ్గించడానికి ఈ చొరవ ఎంతగానో దోహద పడుతుంది. అంతేగాక సమ్మిళిత, స్థిరమైన వృద్ధి సాధనకుపి–4 ఉపకరిస్తుంది. పి–4 అమలులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్గదర్శి–బంగారు కుటుంబాల మధ్య ఒక సహాయకుడిగా వ్యవహరిస్తుంది. పురోగతిని రియల్ టైంలో పురోగతిని పర్యవేక్షించేందుకు డిజిటల్ సాధనాలను అందిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇప్పటికే డేటా విశ్లేషణలు, ఆన్–గ్రౌండ్ సర్వేలు, గ్రామ సభల ధ్రువీకరణల ద్వారా 20 లక్షల అత్యంత వెనుకబడిన కుటుంబాలను గుర్తించింది. తదుపరి క్రమంలో మిగతా కుటుంబాలను కూడా సామాజిక ఆర్థిక స్థితి ఆధారంగా ఎంపిక చేసే అవకాశం ఉంది.ఈ ప్రయత్నాన్ని అన్ని విధాలా విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం మంత్రులు, శాసన సభ్యులు, అధికారులకు అప్పగించింది. అదే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీరో పావర్టీ–పి4 ప్లాట్‌ఫామ్ (https://zeropovertyp4.ap.gov.in) ను ప్రారంభిం చారు. ఇది బంగారు కుటుంబం, కుటుంబాలను గుర్తించి వారికి మద్దతు ఇవ్వడానికి వారి నిబద్ధతను ప్రతిజ్ఞ ద్వారా తెలియ జేయవచ్చు. ప్రతిజ్ఞ తీసుకున్న తర్వాత మార్గదర్శికి వారి నిబద్ధతకు గుర్తింపుగా ఆన్‌లైన్ సర్టిఫికేట్ లభిస్తుంది.వచ్చే ఉగాది పండుగ నాటికి పి–4 ద్వారా సాధించిన ఫలితాలను అంచనా వేసి డిజిటల్ డాష్‌బోర్డ్ ద్వారా పురోగతిని ట్రాక్ చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

ఈ హ్యాండ్‌హోల్డింగ్, మద్దతు ప్రక్రియను ప్రారంభించడానికి ముఖ్యమంత్రి గుంటూరు జిల్లాకు చెందిన కడియం నరసింహ స్వామి కుటుంబం, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన మచ్చా ఇమ్మాన్యుయేల్‌తో సహా రెండు బంగారు కుటుంబ కుటుంబాలను పారిశ్రామికవేత్తలు పి.వి. కృష్ణారెడ్డి, అనిల్ కుమార్ సిహెచ్, సజ్జన్ కుమార్ గోయంకతో సహా ముగ్గురు ప్రముఖ మార్గదర్శులకు పరిచయం చేశారు. వారు ఈ కుటుంబాలకు మద్దతు ఇవ్వడానికి తమ అంకితభావాన్ని వ్యక్తం చేసి తమ నిబద్ధతను ప్రతిజ్ఞ చేశారు. ముఖ్యంగా కృష్ణారెడ్డి కృష్ణా జిల్లాలోని సొంత మండలమైన గుడ్లవల్లేరు మండలాన్ని దత్తత తీసుకునే ప్రణాళికను ప్రకటించారు. ఆమండలంలో సర్వే జరిపించి పేదకుటుంబాలను ఏవిధంగా అదుకోవాలనే కార్యాచరణను చేపట్టనున్నదీ వివరించారు.

ఈ గొప్ప ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఈ చొరవను పేదరిక నిర్మూలనకు ప్రపంచ ప్రమాణంగా ఉపయోగపడే ఒక మైలురాయి, సామాజిక పరివర్తన నమూనాగా ప్రశంసించారు. "మొదటిసారిగా మేం సంపన్నులు, నిరుపేదల మధ్య ప్రత్యక్ష మార్గదర్శకత్వాన్ని సంస్థాగతం చేస్తున్నామన్నారు. తర్వాత ఆర్థిక సహాయం భవిష్యత్తు మార్గదర్శకత్వం, సమగ్రాభివృద్ధికి తగిన అవకాశాలు వారికి చేరేలా చూస్తున్నామని అన్నారు. చారిత్రక, ప్రపంచ ఉదాహరణల నుండి ప్రేరణ పొందిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కు మహారాజా సాయాజీరావు గైక్వాడ్ అందించిన మద్దతును సీఎం ప్రత్యేకంగా ఉదహరించారు. అంబేద్కర్, బిల్ గేట్స్, వారెన్ బఫెట్ వంటి దాతలు సమాజంలో వెనుకబడిన వర్గాలకు తిరిగి ఇవ్వాలని, వారిని ఉద్ధరించాలని కోరారని సీఎం ఈసందర్భంగా గుర్తు చేశారు.

ఈ సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ పి–4 ముఖ్య లక్ష్యాన్ని ప్రస్తావిస్తూ "బాధ్యతా యుతమైన ప్రభుత్వం తాత్కాలిక ఉపశమనాన్ని అందించడమే కాకుండా ఒక రోజు మార్గదర్శులుగా మారే స్వయం సమృద్ధిగల కుటుంబాలను సృష్టిస్తుందని అన్నారు. ఈ చొరవ కేవలం ఆర్థిక సహాయం గురించే కాదని ఇది శాశ్వత సాధికారత వారసత్వాన్ని సృష్టించడం గురించని పేర్కొన్నారు.

జీరో పావర్టీ–పి4 చొరవతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2029 నాటికి రాష్ట్రంలోని ప్రతి కుటుంబం అభివృద్ధి చెందడానికి అవకాశం ఉందని నిర్ధారిస్తూ సమ్మిళిత సంపన్న భవిష్యత్తును నిర్మించడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించింది... బంగారు కుటుంబ, కుటుంబాలను దత్తత తీసుకుని పేదరికాన్ని అధిగమించడానికి, ఆంధ్రప్రదేశ్ ను సంపన్న, ఆరోగ్యకరమైన, సంతోషకరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు వారి సమయం, మార్గదర్శకత్వం, ఆర్థిక మద్దతును అందించాలని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మార్గదర్శులను కోరారు.

అనంతరం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి బంగారు కుటుంబం, కుటుంబాలకు సహాయం చేసేందుకు ముందుకు వచ్చిన మార్గదర్శులకు ప్రతిజ్ఞ సర్టిఫికెట్‌ను ప్రదానం చేశారు. ఈ పి–4 ప్రారంభ కార్యక్రమం లో కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్ సహా పలువురు మంత్రులు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, పారిశ్రామిక వేత్తలు,10,000 మందికి పైగా హాజరయ్యారు. అనంతరం సాయంత్రం మార్గదర్శులకు ఏర్పాటు చేసిన విందుతో ఈ కార్యక్రమం ముగిసింది.

**రామచంద్రపురం: పవిత్ర రంజాన్ పర్వదినాన ముస్లిం సోదరులు ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని కూటమి పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం ప్రారంభించారు.**



# భలే.. భలే.. పిడకల యుద్ధం

◆ కైరుప్పలలో అద్భుత సమరం
◆ కర్నూలు జిల్లాలో ప్రాచీన ఆచారం

(బహదూర్)

కర్నూలు జిల్లాలోని ఆస్పరి మండలం కైరుప్పలలో ఉద్రిక్తత నెలకొంది. సోమవారం రెండు వర్గాలుగా వీరభద్రస్వామి, కాళీకామాత భక్తులు విడిపోయారు. వీరి మధ్య హోరా హోరీగా పిడకల సమరం మొదలైంది. ఈ పిడకల సమరం చూసేందుకు భారీగా జనం తరలి వచ్చారు. శ్రీ వీరభద్రస్వామి, కాళికాదేవి మధ్య ప్రేమ వివాహం విజయవంతమైంది. అందుకు పిడకల సమరం దోహదపడటంతో ప్రతి ఏటా కైరుప్పల గ్రామంలో దీనిని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

ఈ వేడుకను నిర్వహించేందుకు గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు చేశారు. తొలుత శ్రీవీరభద్రస్వామి, కాళీకాదేవికి గ్రామస్తులు పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు రెండు వర్గాలుగా విడిపోయి.. పిడకల సమరంలో పాల్గొన్నారు.

ఈ పిడకల సమరం చూసేందుకు కర్నూలు జిల్లా ప్రజలే కాకుండా పొరుగునున్న కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ప్రజలు సైతం భారీగా కైరుప్పలకు చేరుకున్నారు. ఈ పిడకల సమరానికి చారిత్రక నేపథ్యంలో ఉందని గ్రామస్తులు ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు

### చారిత్రక నేపథ్యం..

విహార యాత్రకు వెళ్లిన వీరభద్రస్వామిని చూసి కాళీకాదేవి ప్రేమలో పడింది. వివాహం చేసుకొంటానని ఆమెను వీరభద్రుడు మాట ఇస్తాడు. అయితే ఆ తర్వాత వీరభద్రస్వామి ఇచ్చిన మాట తప్పడంతో.. కాళీకా దేవి వర్గీయులకు ఆగ్రహం కట్టలు తెంచుకొంది. దీంతో వీరభద్రుడి వర్గీయులపై పిడకలతో దాడికి దిగారు. వీరభద్ర స్వామి వర్గీయులు సైతం ఎదురు దాడికి దిగారు.

ఈ నేపథ్యంలో ఈ పిడకల సమరాన్ని ఆపించి.. పెద్దలు పంచాయితీ చేసి.. వీరభద్రస్వామికి కాళీకాదేవికి వివాహం చేశారని గ్రామస్తులు ఈ సందర్భంగా వివరించారు. వీరభద్రస్వామి, కాళికాదేవి ప్రేమ వ్యవహారం కారణంగా భక్తులు పిడకల సమరం చేసుకోవడం శతాబ్దాలుగా ఆచారంగా వస్తోందని తెలిపారు.

### పిడకల సమరం ఇలా

పుప్పాలదొడ్డి, చెన్నంపల్లి, అలారుదిన్నె, వెంగళాయదొడ్డి, కారుమంచి, కలపరి గ్రామాల ప్రజలు తమ కోరికలను తీర్చిన వీరభద్రుడికి మొక్కుబడి సమర్పించేందుకు ఒక నెల ముందు నుంచి పశువుల పేడతో ఈ పిడకలు తయారు చేస్తారని వివరించారు. ఉగాది వెళ్లిన



మరుసటి రోజు ఆ పిడకలను దేవుడి సన్నిధిలో ఉంచుతారని.. ఆ క్రమంలో పిడకల సమరానికి ముందు భక్తులు రెండు వర్గాలుగా విడిపోతారని చెప్పారు. అనంతరం ఈ రెండు వర్గాలు పిడకలతో కొట్టుకుంటారని.. అయితే ఈ సమరంలో దెబ్బలు తగలకుండా తుండు గుడ్డలను గ్రామస్తులు తమ ముఖాలకు ముసుగు తొడుక్కుంటారని పేర్కొన్నారు. దాదాపు అరగంట పాటు ఈ పిడకల సమరం జరుగుతోందని తెలిపారు. ఈ సమరంలో పలువురు భక్తులు గాయపడుతారని.. దీంతో వారంతా స్వామి వారి కుంకుమను ఆ గాయాలపై రాసుకుంటారని పేర్కొన్నారు.

### ఇది ప్రాచీన ఆచారం..

కారుమంచి గ్రామానికి చెందిన పెద్దరెడ్డి వంశస్థుల్లో ఒకరు పిడకల సమరం రోజు శిరస్సున కిరీటం ధరిస్తారు. అలాగే ఖడ్గం చేత పట్టుకుని అశ్వంపై కైరుప్పల గ్రామానికి తన అనుచరులతో వారు కలిసి వస్తారు. అనంతరం వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కారుమంచి వైపు వెళ్తారు. ఆ తర్వాత పిడకల సమరం ప్రారంభమవుతోంది. అయితే కైరుప్పలలోని ఆలయం అభివృద్ధిలో పెద్దరెడ్డి వంశస్థులు కీలక పాత్ర పోషించారు. ఈ నేపథ్యంలో ఆ కుటుంబానికి స్వామి ఉత్సవాల్లో ప్రత్యేక స్థానం కల్పిస్తారని గ్రామస్తులు వివరించారు.

# రేవంత్.. ప్రజలే నీకు ఉరివేసే రోజులు దగ్గరపడ్డాయి

◆ రేవంత్ భాష తీరే ఆయనను బొందపెడుతుంది
◆ హుజూర్నగర్ సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డ మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి

**సూర్యాపేట:** రేవంత్ భాషలో ఎలాంటి మార్పు రాలేదు.సీఎం అనే సోయిలేకుండా దిగజారుడు వ్యాఖ్యలు.. ఆయన భాష తీరే ఆయనను బొందపెడుతుంది. అదే భాష అవే పదాలు. ముఖ్యమంత్రి స్థాయి వచ్చిన మూర?త్వం మారడం లేదు. పచ్చి అబద్ధాలు. అవే అర్థం లేని ఆరోపణలు.

15 నెలలు గడిచినా కేసీఆర్ మాట లేకుండా సభ సాగట్లేదు. సోనియా 6 గ్యారంటీలను నమ్మి ప్రజలు మోసపోయారు తప్ప రేవంత్ రెడ్డి మూర?త్వపు మాటలకు కాదు. కాళేశ్వరాన్ని కెసిఆర్ కు అప్పగిస్తే మూడు రోజుల్లో నీళ్లు ఇచ్చి చూపిస్తామని చెప్పిన ఎలాంటి స్పందన లేదు. మళ్లీ రైతులకు కష్టాలు మొదలయ్యాయి. పంట పొలాల వద్ద కన్నీరు పెడుతున్నరు.

కడుపుమండిన రైతులు, మహిళలు ప్రభుత్వానికి, రేవంత్ కు శాపనార్థాలు పెడుతుండ్రు. ప్రభుత్వం ఇస్తామన్న రుణమాఫీ లేదు. రైతుబంధు లేదు. బీమా లేదు. ప్రతిదీ మభ్యపెట్టి మోసం చేశారు.బోనస్ ఇవ్వాల్సి వస్తుందని అసలు ధాన్యమే కొనడం లేదు.

ఉన్న ధాన్యం ఎంత అంటే ఎక్కడ సమాధానం లేదు. ప్రతిపక్ష నాయకుల ఫోన్లను అధికారులు ఎత్తడమే లేదు. వాన కాలంలో ఏ పంట ఎంత కొన్నారు.. దొడ్డు రకానికి బోనస్ ఇస్తామని మాటమార్చి సన్నధాన్యానికి బోనస్ అన్నారు. ఎంత ధాన్యం కొన్నారు? ఎంత బోనస్ ఇచ్చారు అంటే సమాధానం లేదు.

నిన్న హుజూర్నగర్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే మూర?త్వాన్ని అజ్ఞానాన్ని ప్రదర్శించిండు. మళ్ళీ కెసిఆర్ ను తిట్టడం తప్ప వేరే పని లేదు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై విషం కక్కి ప్రజాక్షేత్రంలో బతకడం సాధ్యం కాదు. ఇంకా మూడేళ్లు అధికారంలో ఉంటారని తెలిసికూడా, కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజలు భయ పడకుండా ఎండగడుతున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ఉరివేస్తా అంటే ప్రజలే నీకు ఉరివేసే రోజులు దగ్గరపడ్డాయి. నీ గురించి ఒక్క రోజు కూడా మాట్లాడలేదు. కేసీఆర్ గురించి మాట్లాడనిదే నీకు పూట గడవదు. పక్క దేశాలు చూడు. ప్రజలు తిరుగబడితే ఎలా కూలిపోయాయో తెలుస్తుంది. పద్ధతి భాష మార్చుకోవాలి. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి. గత ఏడాది



కొన్న సన్న వడ్లు ఎన్ని.. ఇచ్చిన బోనస్ ఎంతో సమాధానం చెప్పాలి..

రబీ ధాన్యం కొనుగోలు చేసేందుకు ఇప్పటివరకు ఎలాంటి సమీక్షలు చేయలేదు.. అసలు కొనుగోలు చేస్తారా లేదా తెలియదు. నీళ్లు ఇవ్వమంటే రైతుల పొలాలు వేసుకోరు. నేడు నీళ్ళు ఇస్తామని ఇవ్వకపోవడంతో వేలాది ఎకరాలు నష్టపోయారు. ఒక తడికి ఇస్తే వేలాది ఎకరాలు పెట్టుబడి అయినా వస్తుంది. చివరి భూముల వరకు నీళ్లు ఇవ్వాలి.

ధాన్యం కొనుగోళ్లపై వెంటనే ఒక ప్రకటన చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మేడిగడ్డ నుంచి 9000 క్యూసెక్కుల నీరును పారించాము. కన్నెపల్లి పంప్ హౌస్ బాగానే ఉందని అధికారులు చెబుతున్నారు. అయినా నడిపించే సోయి ప్రభుత్వానికి లేదు. NDSP ఒక సాకుతో కాళేశ్వరం నీళ్లు రాకుండా అడ్డుకుంటున్నారు.

చంద్రబాబు నిబంధనలు తుంగలో తొక్కి నీళ్లు తీసుకుపోతుంటే ఇక్కడి ప్రభుత్వానికి సోయిలేదు. రైతులు మేలుకోవాలి..కాళేశ్వరం కొనసాగింపుకు మరో ఉద్యమం చేయాలి.

# అంతరాయాల సమస్యలను పరిష్కరిస్తాం

● కేంద్రమంత్రి పెమ్మసానిని కలిసిన టెలికాం ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్ (టిప్)
● బిఎస్ఎన్ఎల్ టిప్ ఆపరేటర్లకు పెమ్మసాని భరోసా



**గుంటూరు,మహానాడు:**
"బిఎస్ఎన్ఎల్ సేవలలో సంబంధించి తరచూ తలెత్తుతున్న అంతరాయాలను, ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించి టెలికం ఇన్ఫ్రా స్ట్రక్చర్ ప్రొవైడర్లకు సమస్య లేకుండా పరిష్కరిస్తాను." అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ భరోసా ఇచ్చారు.

బిఎస్ఎన్ఎల్ నుంచి అందిస్తున్న ఇంటర్నెట్ (బ్యాండ్ విత్) సమస్యలు, ప్రసారాల అంతరాయాలు, బిల్ పేమెంట్లు తదితర అంశాలపై నిత్యం తలెత్తుతున్న సమస్యలను బిఎస్ఎన్ఎల్ టెలికాం ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్లు కేంద్ర మంత్రి గారికి ఆయన కార్యాలయంలో సోమవారం కలిసి వివరించారు.

స్పీడ్ ఇష్యూస్ తో పాటు చెన్నై – విజయవాడ లైన్‌లో మల్టీపుల్ లైన్ల మధ్యన తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించడంలో బిఎస్ఎన్ఎల్ అధికారులు విఫలమవుతున్నారని అలాగే బ్యాక్ ఎండ్‌లోని బ్యాండ్ విత్ ప్రస్తుత అవసరాలకు తగ్గట్లుగా సౌకర్యాలు మెరుగుపరచడంలో విఫలమవుతున్నారని ఆపరేటర్లు వివరించారు. గుంటూరు జిల్లాలో ప్రస్తుతం లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి, పనిచేస్తున్న ఆపరేటర్లను కాదని, కొత్తగా ఆపరేటర్లను ఏర్పాటు చేసిన గుంటూరు జిల్లా ఉన్నతాధికారిపై ఈ సందర్భంగా ఆపరేటర్లు ఫిర్యాదు చేశారు.

సమస్యలను పూర్తిగా తెలుసుకున్న పెమ్మసాని స్పందిస్తూ తక్షణమే బిఎస్ఎన్ఎల్ సిజిఎం శేషాచలం గారితో ఫోన్లో మాట్లాడారు. టిప్ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరణ అడిగారు. సజావుగా పనిచేసే ఆపరేటర్లను ఇబ్బంది పెడితే ఊరుకోబోమని, న్యాయబద్ధంగా వాళ్ళకి అందించాల్సిన సౌకర్యాలను వెంటనే ఏర్పాటు చేయాలని, బిల్లులు చెల్లింపుల విషయంలో పారదర్శకంగా ఉండాలని ఈ సందర్భంగా పెమ్మసాని గారు అధికారులకు సూచించారు. అలాగే క్షేత్రస్థాయిలో మోనిటరింగ్ సిస్టమ్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, ఎక్కడ తప్పు జరుగుతుందో వెంటనే తనకు సమాచారం ఇవ్వాలని, ఆపరేటర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం టిప్ ఆపరేటర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నాయకత్వంలో ఎవరికి అన్యాయం జరగబోదని, న్యాయబద్ధంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా ఆపరేటర్లకు అందాల్సిన సౌకర్యాలను అందించేలా చూస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో టిప్ స్టేట్ ప్రెసిడెంట్ సోమశేఖర్, జనరల్ సెక్రటరీ సి.హెచ్ ప్రవీణ్, ట్రెజరర్ వై.వి రావు తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
08
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 01, ఏప్రిల్ 2025 ‖

## దుస్తులు చించి.. దుశ్శాసన పర్వమా? సిగ్గుచేటు!

హైదరాబాద్: సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థుల పై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన అణచివేతకి పాల్పడుతున్నదని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు కేటీఆర్ ని తెలంగాణ భవన్లో కలిశారు. వారి పోరాటానికి అండగా ఉంటామని తెలిపిన కేటీఆర్, ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు.

తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాల ఫలమే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ. తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవ చేస్తున్నారు.

దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది. విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇది. హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పది.

ఈమధ్య కొత్త తరం పిల్లల్లో విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం. కానీ ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటానికి సెల్యూట్ చేస్తున్నాం. ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా కొన్ని ప్రశ్నలను విద్యార్థుల తరఫున పార్టీ తరఫున అడుగుతున్నాము.

రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థులపైన యూనివర్సిటీ భూములపైన రాజకీయం చేస్తున్నది. వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపిమరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలి.

గచ్చిబౌలి నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగింది. ఒక కాంక్రీట్ జంగల్‌గా మారింది. దేశంలోని ఏ నగరంలో అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయి.

పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరి నిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మరియు దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. పశ్చిమ హైదరాబాదులో భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది. సెంట్రల్ యూనివర్సిటీ చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటుంది.

ఒక ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారని విద్యార్థులు అడుగుతున్నారు. ఈ 400 ఎకరాలను అమ్మేముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావం పైన అధ్యయనం చేయాలి అని అడుగుతున్నారు. 2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి, క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది. కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది. కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నది.

మున్నా 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి 30 వేల కోట్ల రూపాయలను సేకరించాలని ప్రయత్నం చేస్తుంది. రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం అప్పులు తేవడం అనే ఎజెండాపైన ప్రజలు నిర్ణయిస్తారు.

ఫ్యూచర్ సిటీ 50 వేల ఎకరాలలో కడతామని చెప్పి ప్రచారం చేసుకుంటున్నారు. ఫార్మాసిటీ భూములతో పాటు మరో 30 వేల ఎకరాలు సేకరించి నూతన నగరం కడతామంటున్నారు. ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు, 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు.

45000 ఎకరాలు ప్రభుత్వానికి అందుబాటులో వచ్చే ఈ తరుణంలో 400 ఎకరాలపైన ఎందుకు ఇంత దారుణంగా దాష్టీకంగా వ్యవహరిస్తున్నారు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. అడ్డమొచ్చిన విద్యార్థులను ఆడబిడ్డలను లాగి పడేసి దుస్తులను చించి మరీ దుశ్శాసనుడి మాదిరి వ్యవహరించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెగబడుతున్నది.

రాహుల్ గాంధీకి కేటీఆర్ సూటి ప్రశ్నలు

అక్కడ బుల్డోజర్లు చేస్తున్న కార్యక్రమాలకు ఉన్నవన్నీ ప్రాణులు అరుస్తున్న విజువల్స్ మీకు కనిపిస్తలేదా రాహుల్ గాంధీ? హైకోర్టులో ఇప్పటికే ఈ అంశంపైన పర్యావరణహితం కోసం ప్రజా ప్రయోజన



రాజ్యం వేయడం జరిగింది.

అయితే ప్రభుత్వం హైకోర్టు ఆదేశాల కన్నా ముందే అరాచకంగా వ్యవహరిస్తున్నది. ఎందుకు రాహుల్ గాంధీ స్పందించడం లేదు? గతంలో రాహుల్ గాంధీ సెంట్రల్ యూనివర్సిటీకి రెండుసార్లు వచ్చి వెళ్లారు. మరీ అలాంటిది విద్యార్థులపైన ఇన్ని అరాచకాలు జరుగుతున్న పర్యావరణంపైన ఇంత అక్రమంగా తమ సొంత ప్రభుత్వం వ్యవహరిస్తున్న ఎందుకు స్పందించడం లేదు?

ఇదే రాహుల్ గాంధీ గతంలో ముంబై ఆరాయి అడవులపైన జాతీయస్థాయిలో మాట్లాడారు. ఇదే రాహుల్ గాంధీ ఛత్తీస్‌గఢ్‌లో హస్దేయో అడవులను ఇతరులకు కేటాయించకుండా మాట్లాడారు. ఇలాంటి రాహుల్ గాంధీ ఈ రోజు హైదరాబాద్ నుండి భవిష్యత్తును పిల్లల భవిష్యత్తును రాష్ట్ర ప్రభుత్వం పణంగా పెడుతుంటే మౌనంగా ఉన్నారు.

అధికారంలోకి వచ్చిన మీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉండాల్సిన అవసరం లేదా? రాహుల్ గాంధీ ఆలోచించాలి.కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూములపైన చేస్తున్న రాజకీయం వలన ఇబ్బందులు పడుతున్న పిల్లలు ,పర్యావరణం, వన్యప్రాణుల రోదనలు మీకు వినిపించడం లేదా రాహుల్ గాంధీ అని ప్రశ్నించారు

విద్యార్థులకు మా పార్టీ తరఫున భరోసా ఇచ్చాము. పార్టీ తరఫున మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అడుగుతాము. రేవంత్ రెడ్డి ఎన్నికల ముందే రియల్ ఎస్టేట్ అంటే.. నేను రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ అని మాట చెప్పినాడు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఫుట్‌బాల్ ఆడి మరీ అక్కడున్న భూములపైన కన్ను వేశాడు

అందుకే పిల్లలు, పర్యావరణం, సెంట్రల్ యూనివర్సిటీ ఏమైనా సరే ఆ భూములు వదిలిపెట్టనని ఈ రోజు అరాచకంగా వ్యవహరిస్తున్నారు. మా పార్టీ తరఫున సెంట్రల్ యూనివర్సిటీకి రావాలని అనేకమంది అడుగుతున్నారు.విద్యార్థుల ఆందోళనను రాజకీయ అభివృద్ధి చేస్తాడు అందుకే మా పార్టీ తరఫున ఇప్పటిదాకా నేరుగా పోలేదు

సరైన వేదికలపైన ఈ అంశాన్ని లేవనెత్తుతాము. పార్లమెంట్ రాజ్యసభలో మా పార్టీ తరఫున కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని హామీ ఇచ్చాము. ప్రజాక్షేత్రంలో కూడా రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం. ప్రభుత్వ ఆస్తులు అమ్ముకుంటే భవిష్యత్ తరాలకు స్మశానాలకు కూడా జాగాలు ఉండవు అంటూ చెప్పింది రేవంత్ రెడ్డి కాదా%ొ% మరీ ఇప్పుడు అవన్నీ రేవంత్ రెడ్డి మర్చిపోయాడు.

పిల్లలు ఇద్దరు యూనివర్సిటీ పిల్లలను అరెస్టు చేశారని%ొ% జైలుకి పంపించారని చెబుతున్నారు. వారికి అండగా ఉంటాము. వాళ్లకి న్యాయపరంగా అన్ని రకాల సహకారం అందిస్తాము. ఆ ఇద్దరు విద్యార్థుల ఆచూకీని వెంటనే రాష్ట్రప్రభుత్వం బయటపెట్టాలి మేరకు డీజీపీని విజ్ఞప్తి చేస్తున్నాం.

వైస్ ఛాన్సలర్ అనుమతులు లేకుండా పోలీసులు వెళ్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోకి వెళ్లే పోలీసులకు ఉండదు. కానీ విచ్చలవిడిగా పోలీసులను పంపించి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారు. విద్యార్థినులను కూడా ఇబ్బందులు పెడుతున్నారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ విద్యార్థులైన విక్రమార్క, శ్రీధర్ బాబు లాంటి వాళ్ళు ఈ అంశంలో ఎందుకు మాట్లాడట్లేదు? వారికి పిల్లల తరఫున నిలబడేందుకు మనసు రావడం లేదు. ఈ అంశంలో అన్ని రాజకీయ పార్టీలు తమ వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నాము బిజెపితో పాటు ఇతర పార్టీలను కూడా డిమాండ్ చేస్తున్నాం.




Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144